Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా

Editor: S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, THURSDAY, 13-8-42 * No. 129

గాంధిజీతో సమాధానం

—(*)—

నిర్బంధవిధానం రద్దు

రాజప్రతినిధికి వర్తకసంస్థల విజ్ఞప్తి

బొంబాయి, ఆగస్టు 12:—

బొంబాయిలో ఇండియను మర్చెంట్సు ఛేంబరు కమిటీవారు నేడు రాజప్రతినిధికి యీలాగు ఒక తంతివార్తనుపంపారు.

"సర్ స్టాఫర్డు క్రిప్సుగారికిని కాంగ్రెసు నాయకులకును మధ్య రాయబారాలెక్కడ నిలచిపోయాయో అక్కడినుంచి వాటిని మళ్లీ దొరతనమువారు ప్రారంభించవలెను. రాజప్రతినిధితో ఉత్తర ప్రత్యుత్తరములను జరుపుటకు గాంధిజీకి అవకాశములను కలుగజేయవలెను. కాంగ్రెసుకు ప్రభుత్వమునకు సమాధానము కుదరకపోతే గొప్ప అనర్థము కలుగుతుందని మాకమిటీ అధ్యక్షుడి వరకే అర్ధసంవత్సరసభలో నెప్పాడు. సమాధానమును కుదుర్చుకొనుటకు రెండుపార్టీల వారుకూడా అంగీకరించలేదు.

గాంధిమహాత్ము డిదివరకే రాజప్రతినిధికు విజ్ఞప్తిని చేశాడు దరిమిలాను రాజప్రతిధికు ఉత్తరమును వ్రాయవలెననికూడా గాంధీజీ కోరాడు. సంఘర్షణము జరుగకుండా చేయవలెనని రాజప్రతినిధిని కోరవలెనని గాంధీజీ నిశ్చయించాడుగాని తుదిసందేశము నియ్యవలెనని నిశ్చయించలేదు. గాంధిజీ వుత్తరము రాజప్రతినిధికి చేరేవరకు వేచియుండకుండా ఇండియాదొరతనమువారు కాంగ్రెసునాయకులనందరిని కూడా తక్షణమే అరెస్టుచేశారు. అందువల్లనే యిప్పుడు దేశమందంతటా అల్లరులు జరుగుతున్నాయి. ఇప్పుడైనా రెండుపార్టీలవారికిన్నీ గౌరవప్రదమైన సమాధానము కుదురవలెను. ఇప్పుడు దేశములో అల్లరులు జరుగుతూ వున్నందున వాణిజ్యము వ్యాపారము వస్తునిర్మాణము మొదలైనవన్నీకూడా నిలచిపోతున్నాయి. తమ దేశమును తాము కాపాడుకొనవలెనని కోరుటకు భారతీయులకు హక్కు వున్నది. ఇండియాకు నిజమైన ప్రభుత్వాధికారము లభిస్తే గాని యిది సాధ్యపడదు. మళ్లీ రాయబారాలను జరిపితే అల్లరులడగిపోతాయి. ఇప్పుడు ప్రజలలో కలిగిన అత్యధికమైన ఆగ్రహము తగ్గిపోతుంది. సామరస్యము కలుగుతుంది. బ్రిటను ఇండియా దేశములకు రెండిటికి కూడా మేలు కలుగుటకే మేము మీకు రాజప్రతినిధికి యీ విజ్ఞప్తిని పంపుతున్నాము."

ఇండియను ఇండస్ట్రీసు అసోసియేషను

బొంబాయి, ఆగస్టు 12:—

ఇండియను ఇండస్ట్రీసు అసోసియేషను కమిటీవారి సభ నిన్న నిక్కడ జరిగినది. ప్రస్తుతము దేశములో యేర్పడిన విషమ పరిస్థితులనుగురించి వీరు చర్చించారు. గవర్నరు జనరలు సంఘము వారికిన్నీ సప్లయి మెంబరుకున్ను, కామర్సు మెంబరుకున్ను, బొంబాయి గవర్నరుకున్ను వారీలాగు తంతివార్తలను పంపారు.

"కాంగ్రెసు నాయకులలో మిక్కిలి హెచ్చుమందిని అరెస్టుచేయుటవల్ల ఇప్పుడు దేశమందంతటా కూడా గొప్ప అల్లరులు జరుగుతున్నాయి. దొరతనమువారు కఠిన విధానము నమలుజరుపుచున్నందున నిర్మాణమునకు గొప్ప నిరోధము కలుగుతున్నది. గనుక దొరతనమువారు వెంటనే కఠినవిధానమును పూర్తిగా నిలిపివేయవలెను. ప్రజలు కోరిన న్యాయమైన కోర్కెలకు అంగీకరించవలెను. ఆలాగుచేస్తే ప్రజలందరు కూడా యుద్ధములో మనఃపూర్వకముగా సహాయము చేస్తారు.

బెంగాలు వర్తకసంఘం

కలకత్తా, ఆగస్టు 12:—

నేడిక్కడ బెంగాలు నేషనలు కామర్సు ఛేంబరు కమిటీసభ జరిగింది. ఈ సభలో యీ దినుక తీర్మాన మాలోచించబడెను.

"రాజప్రతినిధితో ముందుగా హామీలాడుటకు గాంధిమహాత్ముడు నిశ్చయించాడుగాని దొరతనమువారు మహాత్మునకవకాశ మియ్యకుండానే కాంగ్రెసు ప్రధాన నాయకులనందరిని కూడా అరెస్టుచేశారు. అందువల్ల దేశములో యిప్పుడు చాలా అల్లరులు జరుగుతున్నాయి. మిత్రమండలివారికి యుద్ధములో జయము కలగవలెనంటే ఇండియాలో ప్రజలలో అన్ని తెగలవారున్ను మనఃపూర్వకముగా దొరతనమువారికి సహాయము చెయ్యవలెను. కార్మికులు ముఖ్యముగా సహాయము చెయ్యవలెను. ఇప్పుడీ అల్లరుల వల్ల వాణిజ్యవ్యాపారములకు అన్నిచోట్లలోను కూడా నిరోధము కలుగుతున్నది. గనుక భారత స్వాతంత్ర్య సమస్యను ఇండియా దొరతనమువారు వెంటనే అనకూలముగా పరిష్కరించవలెను. ఇది చాలా ముఖ్యమైనది.

కరాచీ మార్కెట్లు మూయబడుట

కరాచీ, ఆగస్టు 10:—

కరాచీలో కాటను మార్కెటును ప్రాన్యాసు మార్కెటును ఆరు రోజులవరకు మూసివుంచవలెనని వర్తకసంఘమువారు తీర్మానించినందున నిని రెండున్ను మూయబడును.

నాగపూరులో దారుణమగు కాల్పులు

అహమ్మదాబాదులో ప్రభాతఫేరీపై కాల్పులు

బొంబాయిలో రెండు పర్యాయములు పోలీసు కాల్పులు

అన్నిరాష్ట్రాలలో విద్యార్థుల కార్మికులసమ్మెలు ప్రదర్శనాలు

మధ్యవరగణాలు

నాగపూరు, ఆగస్టు 12:—

జిల్లాకోర్టువద్ద గుంపులుగా చేరిన జనం చెదరగొట్టబడెను. కాని సాయంకాలం 4 గంటలవరకు జనసమూహములు ఇంకను చెలరేగుచునే యున్నవి.

సాయంకాలం తపాలా ఆఫీసువారి మోటారులారీ నొకదానిని తగులబెట్టిరి.

విద్యార్థులు తరితరులుచేరిన ఒక రౌడీ గుంపు జిల్లాఆఫీసు భవనములమీద రాళ్లు రువ్వెను. పోలీసులు లాఠీచార్జీచేసిన పిమ్మట ఆగుంపు వెడలిపోయెను. అంతేట ముమ్మారు పోలీసువారు తుపాకులను కాల్చిరి. జిల్లా మేజస్ట్రేటుయొక్క ఉత్తరువు ననుసరించి కాల్చిరి. జనసమ్మర్దమును గూర్చిన వివరములింకను తెలియలేదు.

పోస్టాఫీసువద్ద అల్లరి

నాగపూరు పట్టణములో ఒక తపాలాఫీసువద్దకు జనసమూహము వచ్చెను. అచట జనులపై పోలీసువారు 23 పర్యాయములు తుపాకులు కాల్చిరి. ఒక్కడుమాత్రము మరణించెను. 19 మంది పోలీసులకు రాళ్లదెబ్బలు తగిలెను. ఇంతకంటే వార్త లేమియు రాలేదు. కంటీ కంటోన్మెంటునుండి పటాలమొకటి నాగపూరుకు రప్పింపబడెను. వీధులలో గుమికూడిన జనులు తరిమివేయబడుచున్నారు. రాత్రి చీకటిపడినతర్వాత వీధులలో ఎవరూ తిరుగరాదని జిల్లా మేజస్ట్రేటు ఉత్తరువు జారీచేసెను.

జబ్బల్పూరులో

జబ్బల్పూరులోను, అమరావతిలోను గత రెండుదినముల నుండియు ఇటువంటి అల్లరులే జరిగెను, జనులు ఎచ్చటను గుమికూడియుండరాదనియు, లాఠీలు చేతబట్టి తిరుగరాదనియు అమరావతిలో నిన్న ఉత్తరువు జారీచేయబడెను. రాత్రి ఎవరున్నూ తిరుగరాదనే ఉత్తరువు జబల్పూరులోను అమరావతిలోను కూడా జారీచేయబడెను, యితర ప్రాంతాలలో అల్లరులేమియు లేవు.

వార్ధాలో తుపాకీకాల్పులు

నాగపూరు, ఆగస్టు 12:—

నిన్నసాయంకాలం వార్ధాలో జనులు కొందరు అక్రమసమావేశంగా చేరియుండిరి. 4 పర్యాయములు జనులపైన తుపాకులు కాల్చబడెను. కాని, జనులు చెదలిపోకుండ భీష్మించిరి. జనులలో ఇద్దరికి గాయములయ్యెను. ఒకడు మరణించెను, రెండవవాడు ఆస్పత్రికి చేర్చబడెను. 4 గురు పోలీసులకు గాయములయ్యెను. మీటింగులు, సమావేశములు, ఊరేగింపులు జరుగరాదనియు, చీకటిపడినతర్వాత తిరుగరాదనియు, కర్రలు చేతబట్టి తిరుగరాదనియు, ఉత్తరువులు జారీచేయబడెను. పట్టణమంతటను పోలీసువారు గస్తీ తిరుగుచున్నారు. కల్లోలము అణచివేయబడియున్నది.

కోర్టులవద్ద పిక్కెటింగు

వార్ధాలో కొందరు వాలంటీర్లు ఒక ప్లీడరు నాయకత్వమున లాకోర్టులవద్ద పిక్కెటింగు చేసిరి. ఆ కోర్టులవద్ద స్పెషలు పోలీసు పహారాయిచ్చుచున్నారు. పిక్కెటింగు నాయకుడైన ప్లీడరు అరెస్టు చేయబడెను.

వార్ధాలో స్కూళ్లు, కాలేజీ, పాఠశాలలు మూసివేయబడియున్నవి.

అరెస్టులు

నేటి సాయంకాలం 4 మంది వార్ధాలో అరెస్టుచేయబడిరి. వార్ధా మునిసిపలు చైర్మను గా యిదివరలో పనిచేసియుండిన చూడివాల్‌గారు కూడా అరెస్టుచేయబడిరి. 144 సెక్షను జారీచేయబడెను. 5 గురికంటె యెక్కువ మంది యెచటను సమావేశం కాగూడదు. సాయంత్రం 6 గం మొదలుకొని, ఉదయం 6 గం మధ్య రాత్రి ఎవరూ వీధులలో తిరగరాదు.

కోర్టులవద్ద పిక్కెటింగు చేసినందుకు 6 గురు అరెస్టుచేయబడిరి. పోలీసులు లారీలో పట్టణములో గస్తీ తిరుగుచున్నారు.

బొంబాయి రాష్ట్రం

బొంబయి పరిస్థితులు

బొంబాయి, ఆగస్టు 12:—

ఆగస్టు 12 తేదీన బొంబాయి పరిస్థితులు చాలవరకు చక్కబడినవని తెలుపుచు బొంబాయి డైరెక్టర్ ఆఫ్ ఇన్‌ఫర్‌మేషను ఈ క్రింది ప్రకటనను గావించుచున్నాడు:-

నేడు పోలీసులు రెండుసార్లుమాత్రము కాల్చవలసివచ్చెను. సాయంత్రము 5 గంటల వరకు ఒక్కడు మాత్రము చనిపోయెను సెవేరీలోను,, షెక్‌మెమన్ వీధిలోను ఈ కాల్పులు జరిగెను. సెవెరీవద్ద ప్రజలు పోలీసు మకాముమీదికి రాగా పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు కాల్చెను. సైనికులపై ప్రజలు రాళ్లు రువ్వగా షెక్‌మన్ వీధిలో కాల్పవలసివచ్చెను. ఇతర ప్రదేశములలో నక్కడక్కడ ప్రజలు దుండగములు చేసిరి. వికల్‌భాయిపటేలురోడ్డులో ప్రభుత్వమువారి ధాన్యపుకొట్టును లూటీ చేసిరి.

మధ్యాహ్నము అల్లరులు జరుగుచున్న ప్రాంతములలో అనుమానస్థులను చాలమందిని పట్టివేసిరి.

అల్లరి విద్యార్థులు చర్చిగేటుస్టేషనువద్ద రైళ్లకిటికీలను బ్రద్దలుకొట్టిరి. స్టేషను దెబులపలరాకపోకలకు ఆటంకము కలిగింప ప్రయత్నించిరి. వీరిని పోలీసులు చెదరగొట్టిరి. నగరఉత్తరభాగమున రోడ్లమీదనున్న అడ్డంకులనన్నిటిని మంగళవారము రాత్రి తీసివేసిరి.

మిల్లుప్రాంతములలో స్థితిగతులు అభివృద్ధి యయ్యెను. చాల మిల్లులు యిప్పుడు పని చేయుచున్నవి.

మంగళవారము నాడు 7గురు మరణించిరి. 60 మంది గాయపడిరి.

కాల్పులు

భూలేశ్వర్ ప్రాంతములో జరిగెను

భూలేశ్వరుప్రాంతములో ఈ మూడు రోజులనుండి అల్లరిచేయుచున్నవారిని పోలీసులు పట్టివేయుచుండగా ప్రజలు అడ్డమువచ్చుటచే ఒకచోట మిలిటరీవారు, మరియొకచోట పోలీసులు తుపాకులు కాల్చిరి. ఒక జనసమూహము మిలిటరీ లారీపై రాళ్లురువ్వగా మిలిటరీవారు కాల్చిరి. 2గు గాయపడిరి. జవేరీ బజారులో ఒక తపాలాపెట్టెను ప్రజలు నాశముచేయ ప్రయత్నింపగా పోలీసులు కాల్చిరి. ఇందు

(4-వ పేజీచూడుడు)

కాంగ్రెసుతీర్మానం: చీనా అమెరికా ప్రతినిధులకు అందచేయబడుట

రూజ్‌వెల్టు, చాంగ్‌కైషేక్‌గార్లకు పంపవలెనని శ్రీమతి కృపాలినీసతి కోరిక

తప్పు ఉభయులదని అమెరికా రేడియో వ్యాఖ్యలు

భారతనాయకుల అరెస్టులకు చీనాపత్రికల సంతాపము

కాంగ్రెసుతీర్మానం ప్రతి అమెరికా చైనా ప్రతినిధులకు కివ్వబడుట

ఢిల్లీ, ఆగస్టు 11:—

బొంబాయిలో యీనెల 8 వ తేదిని భారతకాంగ్రెసుసంఘ సభలో స్థిరపరచబడిన సత్యాగ్రహ తీర్మానము ప్రతులను ఆచార్య కృపాలినీగారి భార్య శ్రీమతి సుచేతాగారు ఢిల్లీలోవున్న చీనా, అమెరికా ప్రభుత్వముల కమిషనరులకు పంపారు. శ్రీమతి సుచేతాగారు వీరిద్దరికి వుత్తరములుకూడా వ్రాశారు. ఇవి యీవాళ వీరిద్దరికి అందజేయబడెనని తెలిసింది.

శ్రీమతి సుచేతాగారు అమెరికా కమిషనరుకు పంపిన వుత్తరములో యీలాగు వ్రాశారు.

"భారత కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అబులు కలాం అజదు మహాత్మ గాంధిగార్లను యితర భారత కాంగ్రెస్ నాయకులనుకూడా యీనెల 9 తేదీ ఉదయమున బొంబాయిలో అధికారులు అరెస్టుచేశారు బొంబాయిలో 8 తేదీ అ. భా. కాం. సంఘ సభలో ఆమోదించబడిన తీర్మానము ప్రతులను అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్టుగారికిన్నీ చీనాప్రధాన సేనాని మార్షలు చాంగ్‌కయిషేకుగారికిన్నీ పంపవలెనని మౌలానా అజదుగారు నిశ్చయించి వీరిద్దరికివుత్తరములు కూడా వ్రాశారు. ఆ తీర్మానము ప్రతిని మౌలానా అజదుగారి వుత్తరమును కార్యసంఘమువారి కోరికప్రకారము నేను మీకు పంపాను. మీరు వీటినిరూజ్‌వెల్టుగారి కందచేయగోరుతాను."

ఈరీతిగానే చీనా కమిషనరుకుకూడా శ్రీమతి సుచేతాగారు వ్రాశారు. "వీటిని మార్షలు చాంగుకయిషేకుగారి కందచెయ్యగోరుతాను" అని దీనిలో వ్రాశారు.

చీనాపత్రికల అభిప్రాయము

చుంగుకింగు, ఆగస్టు 12:—

కాంగ్రెసు నాయకుల అరెస్టులను గురించి చీనా పత్రికలు నేటివరకు యేమీ వ్రాయలేదుగాని నేడు పెద్దపెద్దశీర్షికలతో చాలా పత్రికలు దీనినిగురించి వ్రాశాయి. చీనా ప్రభుత్వపక్షపు సెంట్రలు డెయిలీ న్యూసు పత్రిక యీలాగువ్రాసింది.

"పండిత నెహ్రూ, మౌలానాఅజదుగార్లు మొదలైన కాంగ్రెసు ప్రధాననాయకులనందరిని అరెస్టు చేశారన్నవార్త చీనాదేశీయుల కందరికిన్నీ అధికమైన సంతాపమును కలిగించింది."

తకుంగపావులనే స్వతంత్ర పత్రిక యీలాగు వ్రాసింది.

"గాంధిగారు మొదలయిన కాంగ్రెసుప్రధాననాయకులను చాలామందిని అరెస్టుచేశారు. ఇండియాలో అల్లరులు చాలా హెచ్చుగా వున్నవి. అల్లరులవల్ల మరణములుకూడా కలుగుతున్నాయి - అనే వార్త చీనావారి కందరికిన్నీ అత్యధికమైన సంతాపమును కలుగజేసింది. మాకు బ్రిటిషువారున్ను భారతీయులున్ను కూడా స్నేహితులే. ఈ రెండు దేశాలవారున్ను సమాధానపడవలెనని మేము వీరిని కోరివున్నాము. తప్పెవరిది? అనే ప్రశ్నను గురించి మేమిప్పటివరకు యేమిన్ని వ్రాయలేదు ప్రపంచంలో అన్ని దేశములకున్ను స్వాతంత్ర్యమును సమకూర్చుటకే యిప్పుడు మిత్రమండలివారు శత్రుదేశములవారితో యుద్ధము చేస్తున్నారు. భారతీయులుకూడా ఇండియాదేశ స్వాతంత్ర్యముకొరకే ప్రయత్నిస్తున్నారు. మిత్రమండలివారి ఆశయముకూడా యిదేగనుక మేము భారతీయులపట్ల సానుభూతిని తెలుపకుండుటకు కారణ మేదీ లేదు.

తప్పు ఉభయులది

వాషింగ్టను, ఆగస్టు 12:—

కాంగ్రెసు నాయకుల అరెస్టులనుగురించి నేడుఅమెరికానుంచివచ్చినరేడియోవార్తలలో కాంగ్రెసువారిని గురించిన విమర్శ అమెరికా పత్రికలలో వున్నరీతిగా తీవ్రముగా వుండలేదు. విమర్శ ఈ దోరణిలో నున్నది.

"ఈ విషయములో దొరతనమువారున్ను కాంగ్రెసువారున్ను కూడా తప్పుచేశారు. సమాధానమును కుదుర్చుటకు ప్రయత్నము చేస్తే అది కొనసాగదా? దానికొరకు గట్టి ప్రయత్నమును చెయ్యవలెనుగాని వుపేక్ష చెయ్యగూడదు."

మధురలో శాంతి

మద్రాసు పరిస్థితులు గూర్చి ప్రభుత్వ ప్రకటన

మద్రాసు, ఆగస్టు 12: -

మద్రాసు ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించుచున్నారు:—

ఇంక అల్లరులవార్త లేమియును రాలేదు. మధురలో శాంతి పరిస్థితి గలిగినది. రాష్ట్రంలో అనేకభాగాలలో విద్యార్థులు సభలుచేసి సమ్మెలుచేసిరి. ఆ విధంగానే ప్రదర్శనాలు జరిగెను. అసంపూర్ణంగా హర్తాలుజరిగెను. ఇవి ఇండియా డిఫెన్సు రూలు 81-డి కింద చాలవరకు అణచివేయబడెను.

మద్రాసు

మద్రాసులో ఒక స్త్రీకళాశాలలో నాలుగు పురుషులకళాశాలలలో పూర్తిగా మామూలుగానే విద్యార్థులు వచ్చిరి.

మద్రాసు పట్నంలో నిన్న సాయంత్రం కమ్యూనిస్టులు ఒక సభను జేయదలచిరిగాని పెద్దవానవల్ల జరగలేదు. నిన్న లయోలా పచ్చయప్ప కళాశాలల విద్యార్థులు ఊరేగుతూ పోలీసులపై రాళ్లువేసిరి. లాఠీచార్జి చేసి వారిని చెదరగొట్టవలసివచ్చెను. కొంతమంది విద్యార్థులకు కొద్దిపాటి గాయములు తగిలెను. ఈ ఉదయం టెక్నాలజీస్కూలు విద్యార్థులు చిన్న ఊరేగింపుతోరాగా బ్రాడ్వేలో కొద్దిపాటి లాఠీచార్జి చేసి చెదరగొట్టిరి. పచ్చయప్ప కాలేజి విద్యార్థులు పచ్చయప్ప హాస్టెలు దగ్గర కాంపౌండుగోడ వెనుకనుండి ఎలెక్ట్రికు బ్రేయికలమీద రాళ్లు వేయసాగిరి. దానిపాటుకు పోలీసువారిని పంపవలసి వచ్చెను. చిన్న స్కూళ్లలోను, కాలేజీలలోను గూడ సమ్మెలు జరిగెను. పట్నములో చాలమంది ముద్రణాలయములలో పనిచేయువారలు పనికి వెళ్లుట మానిరి.

చాల మండలములలో నేవిధమైన ప్రదర్శనములు గాని జరుగలేదు.

నేటి స్థితిగతులు

ఢిల్లీలో

న్యూఢిల్లీ, ఆగస్టు 13:—

ప్రాతఢిల్లీలో నేటి ఉదయము స్థితిగతులు కొంతమేరకుదుటబడెను. చాందీచౌకు, ఫతేపురీ, ఖారీబేలీ, చౌరీబజారులలో అంగళ్లింకను మూతపడియే యున్నవి. సైనికులు బజారులలో కాపలాకాయుచుండిరి. కాని ప్రజలు నిరాటంకముగా తిరుగుచుండిరి.

బొంబాయిలో

బొంబాయి, ఆగస్టు 13:—

బొంబాయిదక్షిణప్రాంతములలో, ముఖ్యముగా ప్రిన్సెస్ స్ట్రీటు, షెక్‌మెమాన్ వీధి, భూలేశ్వరు, గీర్గామ్ ప్రాంతములలో ప్రజలింకను ఉద్రేకముగానే యున్నారు. కాని ఈ ప్రాంతములలో అల్లరులు జరిగినట్లు తెలియలేదు. దుకాణములలో చాల భాగమింకను మూతపడియే యున్నవి. మంగళదాసు బట్టల మార్కెటు, టోకువ్యాపారము జరుగు ఇతర మార్కెట్లు గూడ మూయబడియున్నవి.

సిడెన్‌హాము కళాశాలలో వాణిజ్య విద్యార్థులు అల్లరిచేయుచు తరగతులకు వెళ్లిన విద్యార్థులను వెలుపలికి రప్పింప ప్రయత్నించిరి.

మునిసిపలు స్కూళ్లు, నగరము నందలి యితరస్కూళ్లు వారమువరకు మూయబడియుండును.

దక్షిణప్రాంతములో బండ్లకు రాకపోకలకింకను అంతరాయములు కలుగుచునే యున్నవి.

మద్రాసు విద్యార్థుల సమ్మె పరిస్థితులు

చెన్నపురి, ఆగస్టు 13:—

ప్రెసిడెన్సీ కళాశాల విద్యార్థులు నిన్న సమావేశమై అనిర్ణీతముగసమ్మెసాగించుటకు నిశ్చయించిరి. మోహన్ కుమారమంగళం, పార్వతికుమారమంగళంగారలు సమ్మె నాపమని ఇచ్చిన హితవును అవహేళనచేసి నేడు సమ్మె సాగించుచున్నట్లు తెలియుచున్నది. గిండీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు నిన్న సమ్మె సాగించిరి. క్రిస్టియన్ కళాశాల విద్యార్థులు గూడా బడికి పోలేదు. పచ్చయప్ప హాస్టలు దగ్గర రైల్వేలైను దగ్గర పోలీసులు కాపలా కాయుచునే యున్నారు.

పచ్చయప్ప, క్రిస్టియన్ కళాశాలల విద్యార్థులు నేడు బడికి కొందరు పోయినట్లునూ, పచ్చయప్ప స్కూలు విద్యార్థులు బడికి పోనట్లునూ తెలియుచున్నది.

తెనాలిలో కాల్పులు

రైల్వే స్టేషనులో అల్లకల్లోలం

గూడ్సువెడ్డు తగులబెట్టబడెను

రైళ్లప్రయాణం ఆగిపోయినది

మద్రాసు, ఆగస్టు 13:—

మద్రాసు ప్రభుత్వమువారి క్రింది ప్రకటనను గావించుచున్నారు:—

తెనాలి స్టేషనుకు నిప్పు

నిన్న ఉదయం 9 గం తెనాలిలో పెద్ద అల్లరిజరిగెను. రెండు వేలమంది ప్రజలు రైలుస్టేషనుపైకివచ్చి స్టేషనుకు నిప్పుముట్టించిరి. పూటీ ప్యాసెంజరు ట్రెయినులోని బనమును దిగనిచ్చి, వాళ్లు పెట్టెలను తగులబెట్టిరి.

తంతికిగెల తెంపుట

ప్రజలు సిగ్నల్ వైర్లు, టెలిఫోను వైర్లు, టెలిగ్రాఫ్ వైర్లను తెంపివేసిరి.

చీరాలలో రైలుబద్దీల నెత్తివేయుట

తెనాలి, చీరాల, తెనాలికి దక్షిణమున మరియొక స్టేషనులోను రైలుబద్దీలు ఎత్తివేయబడెను.

తెనాలి కాల్పులు

తెనాలిలో అల్లరిసంగతి రైల్వే కంపెనీ వారివల్ల తెలుసుకొని గుంటూరునుండి జిల్లా మేజస్ట్రేటు, జిల్లా సూపరింటెండెంటును వెంట బెట్టుకొని, పోలీసులు, సాయుధ రిజర్వుతో తెనాలివచ్చి దిగిరి. లాఠీఛార్జి చేసి గుంపు చెదరగొట్టబడెను గాని తిరిగి వారు సమాహముగ చేరి కర్రలతోను, ఇటుకబొంతలతోను పోలీసులనెదురొక్కనిరి. ఆత్మరక్షణకు పోలీసులు గత్యంతరం లేక తుపాకులు ప్రేల్చవలసి వచ్చెను. కాల్పుల ఫలితముగ నలుగురు మరణించిరి. పదిమంది గాయపడిరి. పరిస్థితులుకంట్రోలులోనున్నవి.

కలకత్తాలైను విచ్ఛేదం

బండ్లరాకపోకలు జరుగలేదు

మదరాసు, ఆగస్టు 13:—

కలకత్తా రైలుమార్గమున తెనాలి మున్నగు స్టేషనులు తగులబెట్టబడి, మార్గ విచ్ఛేదమైన కారణమున కలకత్తాలైనులో నిన్న సాయంత్రంనుండి బండ్లరాక పోకలు జరుగలేదు. మదరాసునుండి నిన్న సాయంత్రం బయల్దేరిన కలకత్తామెయిలు తిరువత్తియూరునుండి వెనుకకువచ్చెను. ఇతరబండ్లు కూడా వెళ్లలేదు.

ఈవాళ ఉదయం రావలసిన కలకత్తా మెయిలు యింకారాలేదు. ఆబండి ఎక్కడ ఉండేది తెలియలేదు. నేడుదయము నెల్లూరునుండి వెళ్లవలసిన గ్రాండు ట్రంకు ఎక్స్‌ప్రెసు కలకత్తాలైను మీదుగాగాక, బొంబాయి లైనుమీదుగా రాయవూరు, వాడి, హైదరాబాదు మార్గమున సుమారు మధ్యాహ్న 12-30 గంటలకు వెళ్లెను. బెజవాడకు వెళ్లవలసిన ప్రయాణికులను గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెసులో గుంతకల్లువరకు పోవనిచ్చి అక్కడనుండి బెజవాడకు పంపెదరు.

కలకత్తాలైనతో బ్రిటిసంట వరకు మాత్రమే ప్రయాణికులబండ్లు వెళ్లుచున్నవి. బండ్లరాకపోకలు యథావిధిగా ఎప్పుడు జరుగునో తెలియదు.

రాజాస్నో

సీసా 1-కి 12 అ.

రాజాస్నో హేర్ ఆయిల్

సీసా 1-కి రు. 1.

రాజాస్నో కస్తూరి సబ్బు

బిళ్ల 1-కి 6 అ.

విమానదాడి ప్రాక్టీసు

మద్రాసులో 14 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 12, రాత్రి 7 గం.ల లోపున అరగంట సేపు విమానదాడి ప్రాక్టీసు జరుగును.

కావలెను

మైసూరుసంస్థానం, ఆంధ్రా, దత్త మండలములకు అర్హులైజట్లు, ప్రత్యేక ఏజంట్లు కావలెను. వివరములతో దరఖాస్తు చేసుకొనుడు. నవభారత్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, పోస్టుబాక్సు నెం. 428, బొంబాయి.

వేలము అమ్మకము

వి.సి. గంగయ్యచెట్టి & కృష్ణయ్యచెట్టి లండ్ కంపెనీ యిన్సూరెన్సీ
ఐ. పి. నెం. 41 & 58 ఆఫ్ 1939

చిత్తూరుజిల్లా వెల్కూరుగ్రామము

నందలి ఖాళీస్థలములు, చిత్తూరుజిల్లా, పెదకాల్వగ్రామ (వెల్కూరు) మండలి మామిడితోటయు, 1942 సం॥ ఆగస్టు 27 వ తేదీ గురువారము మధ్యాహ్నం గం॥ 1 కు, మద్రాసు, త్యాగరాయనగరం, నెం. 48 వస్ త్యాగరాయరోడ్డునందలి "కృష్ణాస్" లో నున్న అఫీషియల్ అస్సైనీస్ ఛేంబర్సు నందు, మెసర్సు మురై అండ్ కో, యేలం దారులచే, యేలంలో అమ్మబడును.

ఇతర వివరములకు, మద్రాసు హైకోర్టు ఆఫీషియల్ అస్సైనీకిగాని లేక మెసర్సు మురై అండ్ కో, 2/18, మాంటురోడ్డు, మద్రాసునకుగాని వ్రాసుకొనుడు.

మీబిడ్డ ఆరోగ్యమునకు తల్లిపాలే అవసరము

పండిత నోరి రామశాస్త్రులవారి

క్షీరవర్ధని

తల్లిపాలను వృద్ధిచేయును

ఆయుర్వేద నిలయం, బెజవాడ.

నెరసిన వెంట్రుక లుండవు

రంగుపోయుటవలన కాదు. నిరపాయకరమగు మా ఆయుర్వేద సువాసనగల నూనె వెంట్రుకలకు సహజమైన నలుపురంగు శాశ్వతముగా చేకూర్చును. నమ్మకములేనిచో డబ్బువాపసు గ్యారంటీ తీసుకొనుడు. కొద్దిగా నెరసిన వారికి అనుకూలించు సీసా ఖరీదు రు 2/8/- అంతా నెరసినవారికి రు. 4/- ఆంగ్లమున వ్రాయుడు. మరా: మెదడుకు, కండ్లకు టానిక్‌గా పనిచేయును.

SANKATHARAN OUSHADHALOY
No. 32 P. O. Katrisarai (Gaya.)

కవిరాజ యస్. కె. చక్రవర్తి

రిత్నుదైనీ బలిష్టదుదూనములు నిలిచిపోయిన బహిష్టును గం 6 లలో పారుటే యిరు పోట్లలో ఖరీదు రూ. 2. కంతానరోగములు.మందు శాశ్వతమైనవి రూ. 3. తాత్కాలికముగా రూ. 2. బాబులు ఇంగ్లీషులో వ్రాయుడు.

KABIRAJ S. K. CHAKRAVERTY,
P. O. Sirajganj, Beat No. 6, BENGAL.

మలబద్ధకము తత్సంబంధమగు ప్రేగుల వ్యాధులకు

పారగాల్

వాడుడు

పారఫిన్ ఆయిల్, అగర్, ఔషధములతో తయారుచేయబడిన శ్రేష్టమైన, తీయని ఔషధము.

దీనిని సేవించినయెడల సుఖవిరేచనమగునట్లు జేయును.

BENGAL CHEMICAL
CALCUTTA :: BOMBAY
ఏజంట్లు:
యస్. డి. గౌండర్ అండ్ కో.,
17, పైలర్సురోడ్డు, కీల్పాక్, మద్రాసు.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ శ్రావణ శు॥ ద్వితీయ
1942 సం॥ ఆగస్టు 14 శుక్రవారం
శు॥ ద్వి ఉ 8-22 పూర్వ సా 6-25 వర్జ్యం రా 1-46 మొ 3.34 కు.
శు॥ తృతీయ ఆగస్టు 15 శనివారం
శు॥ తృ ఉ 8-14 ఉత్త సా 6-48 వర్జ్యం రా 3-10 మొ 4.46 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ ఆగస్టు 13 తేది గురువారము

అహింస—మహాత్ముని హెచ్చరిక

గాంధిమహాత్ముని యొక్కయు ఇతర భారతజాతీయ నాయకుల యొక్కయు అరెస్టులచే ఉద్రేకపూరితులైన ప్రజలు కొన్నిప్రదేశముల యందు దౌర్జన్యచర్యలకు గడంగుచుండిరని ఆక్షేపించుచు అట్టి చర్యలను గాంధిమహాత్ముడు నిరసించియుండెనని మదరాసు మెయిలు పత్రిక హెచ్చరించుచున్నది. ఇంతవరకును గాంధిమహాత్ముని, ఆతని అహింసాసిద్ధాంతములను అపహేళన మొనర్చుచుండెడి మదరాసు మెయిలుపత్రికకు, మహాత్ముని వాక్యములు ఇపుడు ప్రజలు శిరసావహింపవలసిన ప్రమాణవాక్యములుగ దోచినందుల కెంతయు సంతసింపవలసియున్నది. మదరాసు మెయిలు పత్రికయు, ఇతర ఆంగ్ల నాయకులును గూడ, భారతస్వాతంత్ర్యమును గురించి మహాత్ముడు దెలుపుచున్న హితోక్తులగూడ ప్రమాణముగ పరిగణించి తాము గూడ అనుసరించుటకు నిశ్చయించుకొనినచో నెంతయు బాగుగ నుండును.

మెయిలు పత్రిక విషయమెటులున్నను గూడ, గడచిన మూడు నాల్గురోజులుగ దేశమునందు పలుప్రదేశములలో ప్రజలు గుంపులుగ జేరి యొనర్చు దౌర్జన్యచర్యల గాంచి విచారింపని భారతీయులుండరు. ప్రశాంతముగ నాలోచించుకొనునెడల, అట్టి చర్యల నొనర్చినవారు గూడ పశ్చాత్తాపమందక మానరు. హిందూ పత్రిక సూచించినటుల, ప్రభుత్వమువారు, నాయకుల నందరను వెదకివెదకి పట్టుకొనిపోయి ప్రజలకు సరియైన సలహా యొసగి, వారి ఉద్వేగమును అహింసాయుతమగు సక్రమకార్య విధానమార్గముల నడచునటుల జేయువారు లేకుండ చేయుటచే నిట్టిసంఘటనలుసంభవించెను. స్థానిక కాంగ్రెసు నాయకుల నైన వదలియున్నయెడల, దేశమున నిట్టి చర్యలు జరిగియుండెడి వని తలంపము. కాని అధికారులట్టి అవకాశము నొసగకుండుట శోచనీయము.

ఐనను, ఈ సమయమున ప్రజల విధిమాత్రము స్పష్టము. గాంధిమహాత్ముడు, జాతీయోపసంఘమునందు ప్రసంగించుచు, నుడివిన ఈ క్రింది వాక్యమును ప్రతివ్యక్తియు గుర్తింపవలసియున్నది. "ఆగ్రహావేశముచే వారు (బ్రిటిషువారు) ఒకవేళ నేమైనను చేసి మీకు కోపము గల్గింపవచ్చును. అయినను గూడ మీరు దౌర్జన్యచర్యలకు గడంగి అహింసాసిద్ధాంతమునకు అవమానము కల్గింపరాదు. అట్టి చర్యలు జరిగినయెడల—నేను ప్రాణములతో నుండ నని—మీరు పూర్తిగ నమ్మవచ్చును. అందుకు మీరు సిద్ధము గానియెడల, ఈ తీర్మానమును మీరు నిరాకరించుటయే మేలు." అందుచే, దౌర్జన్యచర్యలకు గడగువారు స్వాంత్ర్యోద్యమమునకే నష్టము గల్గించుచున్నారని వేరుగ చెప్పనక్కరలేదు.

ప్రజలు తమలో కలుగు వుద్రేకమును వుత్సాహమును నిగ్రహించుకొని దానిని స్వాతంత్ర్య సాధకమగు కార్యవిధానమున కుపయోగింపవలెను. అచ్చటచట కేవలము ద్రేకపూరితము లగు చర్యలకు గడంగుటవలన, సరియగు ప్రయోజన ముండదు సరిగదా, అనవసరమగు కష్టములుగూడ గలుగవచ్చును. అందుచే ప్రజ లట్టిపద్ధతులకు లోనుగాక, దూరదృష్టితో, శాంతముగ, నాయకులయొక్కయు, మహాత్మునియొక్కయు అభిమతముల బాగుగ దెలిసికొని, త్రికరణశుద్ధిగా అహింసావిధానము ననుసరించెదరని నమ్మెదము.

మహాత్ముడు—ప్రభుత్వ విధి

గాంధిమహాత్ముని అధికారులు అరెస్టుచేసి నాల్గుదినములైనది. అయినను ఇంతవరకును, ప్రభుత్వమువారు మహాత్ముని ఆరోగ్యమును గురించి గాని, వారి కొనగబడుచున్న సౌకర్యముల గురించి గాని, యెట్టి ప్రకటనను గావించియుండలేదు.

అనలే గాంధిమహాత్ముని ఆరోగ్యము సరిగ నుండకపోవుటచే, విశ్రాంతి పుచ్చుకొనవలసిన దని ఇటీవల వైద్యులు సలహా యొసగిరి. అయినను కార్యభారముచే నతడందు కంగీకరింపలేదు. ఇది గాక, "బ్రిటిషు ప్రభుత్వము నదలిపోవలె"నను ఉద్యమమును గాంధిమహాత్ముడు, ప్రారంభించినప్పటి నుండియు గూడ ప్రాయోపవేశ సూచన లాతని ప్రసంగములందు గనుపించుచుండెను. ఈ యుద్యమమున ఉపవాసదీక్షకు గూడ స్థానముగలదని ఇటీవల హరిజన్ పత్రికయందు వ్రాసెను. బొంబాయియందు జరిగిన కార్యసంఘసమావేశమునగూడ, తాను ప్రాయోపవేశము నొనర్చు విషయమును చర్చకు దెచ్చి కార్యసంఘ సభ్యుల అభిప్రాయములను కనుగొనెనని గూడ దెలియవచ్చెను. జాతీయోపసంఘ సమావేశమున గావించిన తుది ప్రసంగమున "భగవంతుడు తనకొసగిన ఆయుఃప్రమాణమును పూర్తిగ జీవింపవలెననియే తాను వాంఛించుచుంటి ననియు, కాని అటుల జరుగునటుల కనిపింపదనియు నుడివెను. ఈ సూచనలవలన, మహాత్ముడు ఉపవాసదీక్షను ప్రారంభించెనేమోయని శంకించి ప్రజలు ఆతురత జెందుచుండుట సహజము.

అందుచే ప్రభుత్వము వారు ప్రజల ఆతురతకు అవకాశము లేకుండ జేయుటకుగాను, ప్రతిదినమును, మహాత్ముని ఆరోగ్యమును గురించి వివరములు దెలుపుచు ప్రకటనల గావించుచుండుటవసరము. దేశమున, అనవసరాందోళనను తొలగించుటకుగాను, అధికారులు వెంటనే ఇట్టి ప్రకటనలను గావించుచు, మహాత్ముడు నిరాహారదీక్షను బూనలేదను విషయమును గూడ మీరు వెల్లడించుచుండు రని నమ్మెదము. అది ప్రభుత్వమువారి కనీసధర్మము.

కాకసస్‌లో విషమపరిస్థితి

చెర్కెస్కు ప్రదేశములో రష్యనుతిరోగమనం

నవరాసిస్కు శత్రువశమగుచో రష్యా నౌకాదళమునకు బాటూంరేవుమాత్రమే మిగులును

స్టాలిన్‌గ్రాడు మార్గమున రష్యను విజయము

లండను, ఆగస్టు 12:—

కాకసస్ స్థితిగతులు విషమముగానున్నవి. అచ్చట చెర్కెస్కు ప్రదేశములో తాము వెనుకకువచ్చినట్లు రష్యను ప్రకటనలో కలదు. చెర్కెస్కు ప్రదేశము నల్లసముద్రమునుండి కాస్పియనుసముద్రమునకు పోవుమార్గము యొక్క మధ్యభాగములో నున్నది.

నల్లసముద్రపురేవగు నవరాసిస్కుకు కూడా అపాయము వాచ్చినది. అది పట్టుపడినచో రష్యను నౌకాదళ మండుటకు ఒక్క బాటూంరేవు మాత్రమే మిగులును.

స్టాలిన్‌గ్రాడు రంగంలో కాటల్నికోవోకు ఉత్తరమున జర్మను పురోగమనమును రష్యను టాంకులు నిలువరించెను.

కాకసస్‌రంగం

మాస్కో, ఆగస్టు 12:—

కాకసస్‌రంగములో స్థితిని రాయిటరు ప్రత్యేకవిలేఖరి ఇట్లు వివరించుచున్నాడు:—

చెర్కెస్కు ప్రాముఖ్యము

"నల్లసముద్రమునుండి కాస్పియను సముద్రమువరకుపోవు పెద్ద రయిలుమార్గముయొక్క బ్రాంచిలైనమీద చెర్కెస్కు ప్రదేశము కలదు. అనగా ఆర్మవీరుకు 75 మైళ్లి ఆగ్నేయము. దక్షిణమున కాకసస్ పర్వతములిచ్చటికి ఎక్కువదూరము కావు. పర్వతసమీపమునన్న రాతిప్రదేశములో ఇప్పుడు యుద్ధము జరుగుచున్నది. ఇచ్చట శత్రువు సమస్థలముగడచి ముందుకు వచ్చినాడని యర్థము. రాతినేల యనుటచేతను ఎనుడు దినుడుగా నుండుటచేతను శత్రువును నిలువరించుటకు ఎక్కువ వీలున్నది. కనుక రష్యనులు గొప్ప స్థయిర్యముతో పోరుచున్నారు. కాకసస్ పర్వతములకు సమీపమునుండుటవల్లను కాస్పియనుసముద్రమునకు పోవుమార్గమున నుండుటవల్లను చెర్కెస్కును ఆక్రమించుట జర్మనులకు ఎక్కువ ప్రయోజనకారిగా నుండును. కాబట్టి అందుకు విశ్వప్రయత్న మొనరించి తీరెదరు. జర్మను పురోగమనమును అరికట్టినట్లింకను చెప్పుటకు వీలులేదు. రెండు జర్మను దాడులు నిలువరింపబడినవి."

క్రాస్నోడారులో శత్రునష్టము

చెర్కెస్కుకన్న కాకసస్ పర్వతములకు ఉత్తరమున ఇంకను దూరమునన్న క్రాస్నోడారు ప్రదేశములో శత్రువును రష్యనులు విశేషముగా నష్టపరచుచున్నారు.

కాని క్రాస్నోడారు ప్రదేశములో శత్రువేన రష్యనులకన్న చాలా హెచ్చుగా నున్నది. ఇచ్చట క్యూబాను నది ఉత్తరపు ఒడ్డునుండి దక్షిణపుఒడ్డుకు దాటుటకు శత్రువు సంరంభించెను. సుమారు వెయ్యిమంది జర్మనులు హతులైనట్లు రష్యనుప్రకటన తెలుపుచున్నది.

మెయికోపు ప్రదేశము

పెట్రోలు గనులు గల మెయికోపు చుట్టుప్రక్కల శత్రుటాంకుల నివహములను నిలువరించుటకుగాను గొప్ప యుద్ధములు జరుగుచున్నవి.

జర్మనులను ఇప్పుడు నిలువరించనిచో తర్వాత కష్టము

రష్యను సైనికపత్రిక యగు రెడ్‌స్టార్ ఇట్లు హెచ్చరించెను:—

"ఇప్పుడున్నచోట అనగా క్యూబాను ప్రాంతములో శత్రువును బంధించి ముందుకు రాకుండ చేయవలెను. ఇంతవరకు శత్రువును త్రోసుకొనిరాకుండ ఆపగలుగలేదు. యిక ఒక నిమిషమైనను తామసింపరాదు. శత్రువు శీఘ్రగమనమునకుగాను మహాప్రయత్నము చేయుచున్నాడు. అతనిని ఆటంకపరచుటకు మనము త్వరపడవలెను."

నవరాసిస్కు పదిపోయినచో

లండను, ఆగస్టు 12:—

క్యూబాక్ ప్రాంతములో నల్లసముద్రపురేవన నవరాసిస్కుకు అపాయము హెచ్చుటను గురించి లండనులోని బ్రిటిషు ప్రభుత్వాధికారు లీరీతిగా వ్యాఖ్యానము చేసిరి:—

"నవరాసిస్కును శత్రువు పట్టుకొనినము చుట్టివేసినను నల్లసముద్రములోని రష్యను నౌకాదళమును అచ్చటినుండి బాటూమకు ఉపసంహరించుకొనవలసియుండును. మధ్యనున్నటుయెస్కీ చిన్నరేవనుటవల్ల అది పనికిరాదు. సెబాస్టపోలునుండి కాకసస్‌కోస్తాలోనున్న నల్లసముద్రపురేవులవరకు జర్మనులు సముద్రముమీదుగా రాకుండ నవరాసిస్కులోని రష్యను యుద్ధనౌకలు పని చేయుచున్నవి. అవి దూరముగా బాటూమకు పోవుచో ఈ కార్యమును సరిగా నిర్వర్తింపజాలవు. బాటూమకు వచ్చు సముద్రమార్గమున చాలాదూరమువరకు రష్యను నౌకాదళ ప్రతిఘటన నిష్పటంతదుక్కువగా నుండజాలదు.

రష్యనుల ధైర్యము

మాస్కో, ఆగస్టు 12:—

కాకసస్‌లో రష్యనులకు తాత్కాలికముగా అపజయములు తటస్థించి నంతమాత్రమున జర్మనులను జయింపజాల రని అనుకొనుట పొరపాటని రష్యను సైనిక పత్రిక హెచ్చరించుచున్నది.

రష్యను ప్రకటన

క్రాస్నోడారు చెర్కెస్కు మెయికోపు ప్రదేశములలో యుద్ధము సాగినట్లు రష్యను ప్రకటనలో కలదు.

స్టాలిన్‌గ్రాడు రంగం

స్టాలిన్‌గ్రాడు రంగములో క్లెట్స్కయా దక్షిణమునను కాటల్నికోవో కుత్తరమునను ప్రారంభమైన తీవ్రయుద్ధము సాగుచునే యున్నది. కాటల్నికోవో ప్రదేశమున బలమైన రష్యనుదాడి ఫలితంగా శత్రువుకు చాలానష్టము కలిగినది.

టాంకు యుద్ధములో రష్యను విజయము

కాటల్నికోవో ప్రదేశమున రష్యను సేనలను భేదించిన జర్మనుటాంకు దళములను రోజంతయు యుద్ధముచేసి రష్యనులు చుట్టివేసిరి. ఇచ్చటినుండి రోడుమీదుగా వాల్గానదిమీదనున్న స్టాలిన్‌గ్రాడు వరకు పోవచ్చునను ఊహతో కొన్నివందల జర్మను టాంకులబయలు దేరెను కాని చివరకు వాటి కీగతి పట్టెను. నిలువలోనున్న రష్యను టాంకులువిజృంభించివిజయము చూరగొనెను. ఆతర్వాత శత్రువు రోడుమార్గమును చేరుకొనుటకు మరలమరల ప్రయత్నముచేసెను, కాని ఒక్కమారైనను అదుపు ముందుకు వేయగలుగలేదు. జర్మనుల కిచ్చట తటస్థించిన అపజయము చాలా గొప్పది. ఎందుకనగా ఇక ఇచ్చట రష్యనులుకాక జర్మనులే స్వరక్షణ ప్రయత్నములో నుండవలసివచ్చును.

వరోనెజు రంగం

వరోనెజ్ రంగంలో ప్రతిమారును జర్మనులు సుమారు వందటాంకులను పంపుచున్నారు. అక్కడక్కడ కొలదిస్థలములు వారికి వశమైనవికాని వరోనెజ్‌కుపడమరను దక్షిణమునను రష్యను పురోగమనము ఆగిపోలేదు. హంగేరియనుల 7వ 10వ డివిజనులు నిర్మూలమైనవి. 14 వ హంగేరియను డివిజనులోకూడ చాలా మంది మరణించిరి. రష్యను విమానములును ఆశ్వికదళములును ఈరంగములో ఎక్కువగా సంరంభించుచున్నవి.

రష్యా యుద్ధపరిస్థితి

మాస్కో, ఆగస్టు 13:—

రాయిటరు విలేఖరి యుద్ధస్థితిని ఇట్లు వర్ణించుచున్నాడు:—

"స్టాలిన్‌గ్రాడురంగంలో క్లెట్స్కయావద్ద ఒక రష్యనుసేన సెనుకకు తగ్గినను మిగతసైన్యము అణుమాత్రమైన చలించక ఉన్నచోటనేఉన్నది. రోజుకు 10 మార్లుచొప్పున జర్మనులు దాడి సలుపుచున్నారు. విపరీతమగు టాంకుల విమానముల సమూహములను జర్మను లిచ్చటికితెచ్చిరి. కాటల్నికోవోకుత్తరమున జర్మనులు ముందుకుపోగలుగుటలేదు. జర్మను టాంకులగమన మిచ్చట నిలిచిపోయినది.

కాకసస్‌రంగంలో చెర్కెస్కునుండి బయలుదేరి కాకసస్ పర్వతములలో బ్లాక్ కనుమను చేరుకొనుటకు శత్రువు పాటుపడవచ్చును. కాకసస్‌పర్వతములను ఈవిధముగా దాటిపోవుట అంతసులభమైనపనికాదు. ఈపర్వతముల మరునవనుండి పోరాడుటకు రష్యనులు గొప్పప్రజ్ఞను అలవరచుకొనిరి. కొలదిగా కొంగలున్న మెయికోపు చెర్కెస్కులలోనే జర్మనులు తమువారిని చాలా మందిని బలియిచ్చిగాని అదుపు ముందుకు వేయగలుగుటలేదు.

అల్యూషియనుదీవులపై అమెరికా సంరంభము

ఇంతవరకు 21 జపానునావలు నష్టమైనవి

కిస్కారేవు చాలావరకు నాశమైనది

అమెరికను ప్రకటన

వాషింగ్టను, ఆగస్టు 12:—

అల్యూషియను దీవుల కూటమిలో జపాను ఆక్రమించిన కిస్కా మొదలగు దీవులపై అమెరికను దాడులవల్ల మొత్తము 21 జపాను నావలకు నష్టము కలిగినదనియు, వీటిలో 10 మునిగినవనియు మిగతవి పాడైనవనియు అమెరికను ప్రకటన తెలుపుచున్నది. ఆ ప్రకటనలో ఇంకను ఈ క్రింది వివరములు కలవు:—

"జూలై 22 వ తేది అమెరికను విమానములు కిస్కా రేవుపై బాంబులు వేసెను కాని మంచు అవరించియుండుటవల్ల ఎట్టి ఫలితము కలిగెనో కనబడలేదు.

జూలై 29 వ తేది అమెరికను విమానములు కిస్కా రేవు ప్రదేశముపై నున్న నావలపైనను దాడిగావించెను.

ఆగస్టు 4 వ తేది జపాను విమానముల అట్టాదీవిదగ్గర ఒక అమెరికను డిస్ట్రాయరు పైకి ఎగబడెనుగాని డిస్ట్రాయరు నిరపాయముగా తప్పించుకొన గలిగెను. ఈ తేదీనాడు కిస్కారేవుపై మరల దాడిజరిగినది.

జపానువారి జలవిమానములు రెండు కూలినవి.

శత్రునావల సముదాయముతో యుద్ధము

ఆగస్టు 8 వ తేది అమెరికను నౌకాదళం విమాన సహాయముతో శత్రునావల గుంపును ఆకస్మికముగా ముట్టడించెను. కిస్కారేవుపైన ఫిరంగిగుండ్లు ప్రేలినవి. అమెరికను నౌకాదళము ప్రేల్చిన యీ ఫిరంగిగుండ్లు విమానముల పైనుండిపడిన బాంబులనిశ్శబ్దమసి జపానువారు ఆకాశమువంకకు తమ ఫిరంగులను బారుచేసిరి. అమెరికను క్రూయిజర్లనుండి డిస్ట్రాయర్లనుండి వెలువడిన గుండ్లతో కోస్తాలోనున్న జపానువారి ఫిరంగుల వరుసలు నిర్మూలమైనవి. కాబట్టి శత్రువుపక్క విమానాల ద్వారానే ప్రతిఘటనము చూసగలిగెను. మా విమాన మొక్కటి మాత్రమే కూలెను.

ఆగస్టు 9 వ తేది జపానువారి రెండుసరకుల నావలకు బాంబుదెబ్బలు తగిలి చాలా నష్టము కలిగెను. అంతకు ముందురోజున దెబ్బతిని మునుగుచున్న జపాను సరకుల నావలు, అమెరికను వైమానికులు తిరిగిపోవునపుడు వృగ్గోచరమయ్యెను."

సాలమన్ దీవుల యుద్ధము

అల్యూషియనుదీవులవద్ద ఇటీవల యుద్ధం మొదలైనసమయమునే, యుద్ధము ప్రారంభమైన సాలమన్ దీవులలోని టులాగీనిసరించి క్రొత్తవార్తలను ప్రకటించలేదు. యుద్ధము సాగుచునేయున్నది.

న్యూగినీ న్యూబ్రిటను

పసిఫిక్ మహాసముద్ర నైరృతిప్రాంతమున సాలమన్ దీవులలోకాక న్యూగినీ, న్యూబ్రిటనలలోకూడా జపానువారి నౌకాశ్రయములకు విమానాశ్రయములకు మిత్రమండలి విమానదాడులవల్ల విపరీతనష్టము కలిగెను. లే, సలాముపా, ల్యూనూ కాయ్ వు నాకనేలలో రెండు వేల పౌండ్ల బరువుగల బాంబులు ఫీఫల్స్ మొనరించెను. జపానువారి మందుగుండ్లు నిలువలు మండిపోయినవి.

జపానువారివిమానాశ్రయములను తర్వాత మరమ్మతు చేసికొనగలిగినను ప్రస్తుతము వాటిని ఉపయోగింపజాలరు. న్యూగినీలో సమరాయిపై 10 నిమిషములపాటు కొనసాగిన విమానపోరాటములో పాల్గొనిన 7 జపాను విమానములను దెబ్బతిన్నవి. శత్రువిమానప్రతిఘటనము చాలా తగ్గినది. అంతమాత్రమున జపానువారికి తనన్ని ఫైటరు విమానము లిచ్చుటలేవని తలపగూడదు.

ఈజిప్టు యుద్ధము

కైరో, ఆగస్టు 12:—

ఉభయపక్షముల సేనలును అప్పుడప్పుడు ఫిరంగులు ప్రయోగించుకొనుటతప్ప ఈజిప్టులో వేరేయుద్ధమేమియు కనబడదు. టొబ్రూకురేవులో బ్రిటిషు విమానములు వేసిన బాంబులవల్ల చాలాచోట్ల మంటలు బయలుదేరెను. శత్రువునావలకు సమీపముగా చాలా బాంబులు పడినవి. సిడిబరాని ఎల్ డాబాలపైన గూడ బ్రిటిషు విమానములు దాడిగావించెను.

బ్రిటిషు విమాన వాహకనావ ముంపు

మధ్యధరా సముద్రములో సంఘటనము

లండను, ఆగస్టు 12:—

"ఈగిల్" అను బ్రిటిషు విమాన వాహకనావను మధ్యధరా సముద్రములో ఒక శత్రు జలాంతర్గామి ముంచెను. ఈ విమానవాహకనావ 22 వేల టన్నులది.

బర్మావాయవ్య ప్రాంతంపై బ్రిటిష్ విమానదాడి

ఢిల్లీ, ఆగస్టు 12:—

బర్మాలోని వాయవ్య ప్రాంతంలో మ్యిట్టానది కలదు. ఆ నదితో వాయరునది కలియును. ఈ రెండునదులు కలియుచోట జపాను ఆక్రమణలోనున్న భవనములమీద నావలమీద బ్రిటిష్ విమానములు సోమవారం బాంబులు వేసెను. కాలేవాచుట్టుప్రక్కల కూడా బ్రిటిష్ విమానాలు బాంబులువేసెను మరసిరంసులనుకూడా కాల్చెను. బ్రిటిష్ విమానాలన్నియు భద్రంగా తిరిగివచ్చెను.

తూర్పురష్యా కపాయము

చుంకింగు, ఆగస్టు 12:—

కాకసస్‌లో జర్మను పురోగమనము బాగా కొనసాగుచున్న సమయముచూచి జపానువారు తూర్పురష్యాపై విజృంభించి వ్లాడివాస్టాకును పట్టుకొనుటకు ప్రయత్నింతురని ఒక చైనాప్రభుత్వాధికారి చెప్పెను. మంచూరియాలోను, అల్యూషియను దీవులలోను జపానువారి సంరంభము మానివ వ్లాడివాస్టాకే వారిలక్ష్యమైనట్లు కనబడుచున్నది.

మిడ్వే కోరల్ సౌకర్యయుద్ధములలో అపజయముపొందిన గనుక ఆస్ట్రేలియాపై దండెత్తుటకు జపాను సాహసించదని ప్రభుత్వాధికారి అభిప్రాయము.

అఖిల భారత పత్రికాసంపాదకుల సభ

శ్రీనివాసనుగారికి గోయింకాగారి సూచన

మదరాసు, ఆగస్టు 12:—

ఇటీవల యిండియాలో కలిగిన పరిస్థితులను గురించి ఆలోచించుటకు మీరు వెంటనే అఖిలభారత పత్రికా సంపాదకుల సభను జరుపవలెను అని ఇండియను ఎక్స్‌ప్రెసు సంపాదకుడు రామనాథ గోయింకాగారు అ. భా. పత్రికా సంపాదకుల సంఘమునకు అధ్యక్షులైన కె. శ్రీనివాసనుకు సూచన చేశారు.

ప్రతాప పత్రిక ధరావతు రద్దు

లాహోరు, ఆగస్టు 12:—

లాహోరులో ఉరుదు భాషలో వెలువడుతూవున్న ప్రతాప అనే పేరుగల దినపత్రిక సంపాదకుడు 2000 రూపాయిలను యీ పత్రికకు సంబంధించిన ముద్రాలయము వారు 500 రూపాయిలను యిదివరకు ధరావతు చెల్లించారు. సత్యాగ్రహము ప్రారంభించబడక పూర్వమే కాంగ్రెసు నాయకులందరిని అరెస్టుచేయవలెనని రాజప్రతినిధి కార్యసంఘములో సర్ ఫిరోజ్ ఖానున్యూన్ గారు చెప్పుటనుగురించి జూలైనెల 6 వ తేదీని వక వ్యాసమున్న 31 వ తేదీని మరివక వ్యాసమున్ను ప్రతాప పత్రికలో ప్రకటించబడెనన్న కారణమువల్ల అధికారులు సంపాదకుడున్ను, ముద్రాపకుడున్ను యిదివరకు చెల్లించిన ధరావతుల మొత్తము 2500 రూపాయిలను కూడా యిప్పుడు వశపరచుకున్నారు.

జపాను ప్రధానికి ప్రమాదం

వాషింగ్టను, ఆగస్టు 12:—

జూన్ నెలలో "కొరియాలో దేశభక్తి గల దేశీయుడొకడు గురిచూచి ప్రయోగించిన తుపాకిగుండు జపాను ప్రధాని తోజోగారికి తగిలి గాయమైనది" అని ఇక్కడ ఇప్పుడు సమాచారము తెలిసెను.

చీఫ్ సెక్రటరీ చార్జి గైకొనుట

మద్రాసు, ఆగస్టు 12:—

ఇ. ఎం. గాస్కోగారు చీఫ్ సెక్రటరీగా ఇవాళ చార్జి గైకొనిరి. శ్రీ. ఎస్. వి. రామమూర్తిగారు అడ్వైజరుగ చార్జి గైకొనిరి

ఆంధ్రమహాసభ

స్థాయిసంఘం ఎన్నికలు

చిత్తూరు జిల్లా

చిత్తూరు, ఆగస్టు 3.—

ఈ దినవ పేర్కొనబడినవారు చిత్తూరు జిల్లానుండి ఆంధ్రమహాసభ స్థాయిసంఘం సభ్యులుగ ఎన్నుకోబడిరి:— శ్రీ కె. వరదాచారి, పి. కొండారెడ్డి, యం. వి. పాపన్న గుప్త, టి. యస్. రామకృష్ణారెడ్డి, బి. రామకృష్ణరాజు, కె. శ్రీనివాసులురెడ్డి, కె. వెంకటరాజు, యస్. గురవారెడ్డి, పి. టి. జగన్నాథరావు, ఆర్. కృష్ణన్, యస్. మురల్ షా సాహెబు, పి. సాలమనుగార్లు.

పశ్చిమ కృష్ణాజిల్లా

జగ్గయ్యపేటలో ది 31-7-42 న జరిగిన పశ్చిమ కృష్ణాజిల్లా ఆంధ్రసంఘసమావేశమున ఆంధ్రమహాసభా స్థాయిసంఘ సభ్యులుగ యీ దినవరా ఎన్నుకోబడిరి.

(1) శ్రీ ఉయ్యూరు కుమారరాజా రంగయ్యప్పారావు, (2) శ్రీ పిన్నమనేని. పున్నయ్యగారు, (3) మల్లెల శ్రీరామమూర్తి గారు, (4) కొకరపర్తి భావనారాయణ గారు, (5) అయ్యంకి వెంకటరమణయ్య గారు, (6) యద్దనపూడి - రామబ్రహ్మం గారు, (7) గరికపాటి కృష్ణమూర్తిగారు, 8 కడియాల కోటయ్య చౌదరిగారు.

ప॥ గోదావరి జిల్లా

తాడేపల్లిగూడెం, ఆగస్టు 3:—

ఈ క్రిందివారు ఆంధ్రమహాసభ రాష్ట్రీ సంఘపు స్థాయీ సంఘమునకు సభ్యులుగా చేర్చుకోబడిరి.

తుమ్మలపల్లి వీరభద్రరావు (పిప్పర), నడింపల్లి తిరుపతిరాజు (రేలంగి), అబ్దుల్ మజీద్ ఖాన్ (నిడదవోలు), దండు నారాయణరాజు (ఏమరరం), కొత్వాలి గోపాలరావు (తణుకు), జటావల్లభుల పురుషోత్తమ శర్మ (కొవ్వూరు), తాడిమేటి కుటుంబశాస్త్రి (నిడదవోలు), ఇనటూరి మల్లికార్జునరావు (నిడదవోలు), గొట్టుముక్కల వెంకన్న, ఎం. ఎల్. ఎ. (జిల్లాబోర్డు ఉపాధ్యక్షుడు), నెక్కంటి వీరయ్య (చింతలపూడి), జ్ఞేగేశన సూపరాజు, డాక్టరుకి తేళి సత్యనారాయణమూర్తి, చుండూరి రత్తమ్మ (ఏలూరు) గార్లు.

విశాఖపట్నంజిల్లా

అనకాపల్లి, ఆగస్టు 30:—

నేటిసాయంకాలము అనకాపల్లి శ్రీ శారదా గ్రంథాలయభవనమందు విశాఖపట్నం జిల్లా ఆంధ్రసభ సమావేశము శ్రీ మారేపల్లి రామచంద్రశాస్త్రిగారి అధ్యక్షతను జరుపబడెను. శ్రీయుతులు 1. మారేపల్లి రామచంద్రశాస్త్రి, 2. మల్లిమణుగుల జగన్నాథరావు, 3. కంచర్ల రామబ్రహ్మం, 4 భూపతిరాజు వెంకటపతిరాజు, 5. మద్దిపట్లాభిరామరెడ్డి, 6. విన్నకోటదుర్గారావు, 7. విన్నకోట జగన్నాథగుప్త, 8 డోమ హుద్దిన్ సాహెబ్, 9. చిం. మోసెస్, 10. ఉన్నవ వెంకటరామారావు, 11. గోనా సీతారామస్వామి, 12. ఉప్పల సత్యనారాయణ, 13. పెంటకోట ఆదినారాయణ, 14. శ్రీమతి చింతామణిభట్ల లక్ష్మీ బాయమ్మ గార్లు స్థాయిసంఘ సభ్యులుగా ఎన్నుకోబడిరి.

(స్వ. వి.)

మద్రాసుమండలం

మద్రాసు, ఆగస్టు 6:—

ఆంధ్ర మహాసభ ప్రతినిధి శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యగారు 5-8-42 తేదీన విక్టోరియా పబ్లిక్‌హాలులో జరిపిన సమావేశమందు మద్రాసునుండి ఈ క్రిందివారు ఆంధ్రమహాసభ స్థాయిసంఘమునకు సభ్యులుగా ఎన్నుకోబడిరి:—

టంగుటూరి ప్రకాశంగారు, బడలెంకి శుభప్రసాదుగారు, గద్దెరంగయ్యనాయుడుగారు, ఉప్పులూరు కాళిదాసుగారు, చల్లా జగన్నాథంగారు, న్యాయపతి నారాయణమూర్తిగారు, బచ్చు జగన్నాథదాసుగారు, గుమ్మిడిదల దుర్గాబాయమ్మగారు, బులుసు సాంబమూర్తిగారు, వాకిళ్ల వెంకటేశ్వరశాస్త్రిగారు, వి. వి. గిరిగారు, తాపీ ధర్మారావుగారు, గిడుగు సీతాపతిరావుగారు, పిఠాపురం యువరాజాగారు, రావుబహద్దరు తుంపూరి భగవంతం గుప్తగారు, దివాన్ బహద్దర్ యం. బొలసుందరంనాయుడుగారు, డాక్టరు శి. యస్. కేసరిగారు, కలివిండి వెంకట్రాయరాజుగారు, కస్తూరి నరసింహారావుగారు, నార్ల వెంకటేశ్వరరావుగారు, పాలి వెంకటాచలం శ్రేష్ఠిగారు, ఆర్. వి. రంగారావుగారు, నీలంరాజు శేషయ్యగారు, యం. రామానుజరావు నాయుడు, పురం ప్రకాశరావుగారు.

గోదావరి వరదలు

రాజోలు ప్రాంతప్రజలకు గొప్ప నష్టము

(స్వకీయవిలేఖరి)

రాజోలు, ఆగస్టు 10:—

6-8-42 రాత్రి రాజోలుకు అయిదు మైళ్లలో రామరాజులంకవద్ద గండిపడి రాజులంక దిండిగ్రామాలు మునిగిపోయినవి. ఇళ్లు చాలావరకు కూలిపోయి నాయి మూడువేలమంది జనం ఆవస్థలపాలైనారు. కార్మికుల కొంపలు, భూస్వాముల భవంతులూ కూడా కూలినవి. అర్ధరాత్రి బొద్దులోతుపైగా నీరు వీగులునిండి ఇళ్లు చుట్టుముట్టడంచేత మనుష్యులు, పశువులు, కుక్కలు, కోళ్లు తిండికి ఉనికికి తొట్రుపడ్డారు.

బాధితులకు సహాయం

7-8-42 న రాజోల్లో శ్రీ అల్లూరి సూర్యనారాయణ రాజుగారు పడవలమీద మనుష్యులను గట్టుకుచేరుస్తూ వంటలు చేయించి భోజనాలు పెట్టేస్తూ కష్టపడ్డారు. 8-8-42 మా కోర్టు మునసబుగారను శ్రీ యెల్లాప్రగడ సత్యనారాయణ మూర్తిగారి ప్రోత్సాహంపైన బారు ఎస్టేసీయేషను గ్రామంలో సుమారు 3 వందల రూపాయిలు వసూలుచేసి మధ్యాహ్నం మున్సబుగారు, లోకలుఫండు డాక్టరుగారు గవర్నమెంటు ప్లీడరు శర్మగారు ఇతర ప్లీడర్లు యూనియను ప్రెసిడెంటుగారు, గ్రామపెద్దలు, కాంగ్రెసువర్కర్లు పడవలు చేసుకొని బియ్యం వగైరాలతో ఆ ప్రదేశానికి వెళ్లి సుమారు 1200 హరిజనులకు పంచిపెట్టి రాత్రి పన్నెండుగంటలకు తిరిగి వచ్చారు.

పంటలు నాశనమైనవి

ఇప్పటికింకా బొద్దులోతువరకు నీరు ప్రవహిస్తోంది. గుడిమెళ్లంక మొదలు మోరి సఖినేటిపల్లి, అంతర్వేదిపాలెం మొదలగు గ్రామాదుల్లో సుమారు జూను జూలైలలో ఊడ్చబడిన పదినేల యెకరాలభూమి నీటిమయమైయుండి వారంరోజుల వరకు నీరు ప్రవహిస్తూనే వుంటుంది. ఊడ్చిన వరినాశనమేనని రైతులు గోలపెడుతున్నారు. అంతా కుళ్లిపోవడం, కొట్టుకు పోవడం జరుగుతుంది. ఇక వండుపడి మెరకైపోగల పని, ఆ భూములు తిరిగి సాగుకు అక్కరకొచ్చేట్టు చెయ్యడానికి చాలా పెట్టుబడి కావాలని ప్రజలు బాధ పడుతున్నారు. ఇళ్లకి, పొలాలకి, పంటకి కలిగినష్టం పదిలక్షలవరకూ వుంటుందని అంచనా వేయబడింది. గవర్నమెంటు ఇంతవరకు సహాయం ఏమీ చేయలేదు. శ్రీ తహశీల్దారుగారు అయిదుబస్తాల బియ్యం అందుకు తగ్గ సామగ్రి అక్కడకు తేర్చారు. అరవైయేళ్ల క్రితం ఒకసారి ఇలాంటి వరద వచ్చిందట. ఆనాటి నష్టంకూడబెట్టుకునేసరికి మళ్లీ ఇప్పుడీ దెబ్బ తగిలింది.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

తాత్కాలిక సవరణచట్టము నకు గవర్నరు అంగీకారము

మద్రాసు, ఆగస్టు 13:—

ఆంధ్ర విశ్వవిద్యాలయం చట్టము ప్రకారము విశాఖపట్నం ప్రధానస్థానంగా ఉండవలెను. అందుకు సంబంధించిన భవనాలు అక్కడగాని, పదిమైళ్ల దూరంలోగాని ఉంటేనే తప్ప యూనివర్సిటీ కాలేజిని గాని ఫస్టుగ్రేడు కాలేజినిగాని నడుపరాదు ఏదైనా ఒక సంస్థను యూనివర్సిటీ కాలేజిగా చేర్చుకోరాదు. యుద్ధపరిస్థితుల మూలంగా విశ్వవిద్యాలయం ప్రధానస్థానము మూడు యూనివర్సిటీకాలేజీలు విశాఖపట్నం నుంచి గుంటూరుకు 1942 ఏప్రిలు 16 న మార్చిరి. మళ్ళీ విశాఖపట్నం పోవటానికి సౌకర్యపరిస్థితు లేర్పడేదాకా వీలుండదు. ఈలోగా యీ మార్పు చట్టం ప్రకారం సక్రమంచేయటానికి ఆంధ్ర విశ్వవిద్యాలయ చట్టం సెక్షను 3 (2) సెక్షను 6 (3) తాత్కాలికంగా ప్రస్తుత యుద్ధం ముగిసేంతవరకు తర్వాత ఏడేండ్లవరకు ఆపరణలో నుండకుండా గవర్నరుగారు తాత్కాలిక సవరణచట్టమునకు అంగీకారము నిచ్చిరి.

కీ॥ శే॥ అభినవనన్నయభట్టారక రాళ్లభండి నృసింహశాస్త్రిగారు

మార్కాపురం, ఆగస్టు 3:—

ఈతాలూకా యెర్రగొండపాలెం వాస్తవ్యులు 'అభినవనన్నయభట్టారక' 'కవిబ్రహ్మ' బిరుదాంకితులునగు శ్రీ రాళ్లభండి నృసింహశాస్త్రిగారు వారి 25 వ సంవత్సరమున నిన్నటి ఉదయం యేజబ్బుచేతనే స్నానము చేసి అశ్వత్థనారాయణుండగ కూర్చుండగా పరమపదమొందిరని తెల్పబడెంత యోచించుచున్నాను. శ్రీ నృసింహశాస్త్రిగారు సంస్కృతము నందును 82 పన్నములవేదము నందును ఆంధ్రభాషయందును గొప్ప పండితులు. కొల్లాపురి సంస్థానమునందు అభినవనన్నయభట్టారక అను బిరుదమును గతసంవత్సరము ఈ లాలూకాలో జరిగిన పండితసభయందు కవిబ్రహ్మ యను బిరుదమును బడసిరి.

(స్వ వి.)

నాగపూరు కౌన్సిలు

(4-వ పేజి తరువాయి)

ఒరిస్సా

బాలసూరు జిల్లా కాంగ్రెసు కార్యాలయసోదా

కటకం, ఆగస్టు 11:—

పోలీసులు నిన్న బాలసూరు జిల్లా కాంగ్రెసు కార్యాలయమును సోదాచేసి ఆక్రమించిరి.

చాలియాగంజ్ కాంగ్రెసు కార్యాలయమును ఖాదీబండారమునకూడా పోలీసు ఆక్రమించుకొన్నారు.

అంబూరులో 144 సెక్షను ఉత్తరవు

వేలూరు, ఆగస్టు 11:—

ఉత్తర ఆర్కాడుజిల్లా అంబూరులోను, చుట్టూ 10 మైళ్ల ప్రాంతమునను ఎక్కడ శాసనోల్లంఘ మును బలపరుచుటకు గాని, ప్రభుత్వచర్యలను నిరసించుటకుగాని బహిరంగసభలు రెండు మాసాలవరకు జరుపరాదని 144 సెక్షను ఉత్తరవు జారీచేయబడెను.

మైసూరు

బెంగ్లూరులో అరెసులు

బెంగ్లూరు, ఆగస్టు 11:—

బెంగ్లూరులో యీవాళ మరి యిద్దరు కాంగ్రెసువాదులు అరెస్టు చేయబడిరి. దీనితో అరెస్టులసంఖ్య 14 అయ్యెను. నిన్న మూయబడ్డ అంగళ్లు హోటళ్లు యీదినం చాలావరకు తెరువబడెను. మైసూరులో మరి ముగ్గురు కాంగ్రెసువాదులుఅరెస్టుచేయబడిరి. తుంకూరులో ఒక సెలవరకు సభలు నిషేధింపబడెను. ఊరేగింపులో నుండిన 4 గురిని పోలీసులు అరెస్టుచేసిరి. ఒక విద్యార్థికూడా సెంటుజోసఫ్ కాలేజిఎదుట అరెస్టు చేయబడెను.

కాంగ్రెసు ఉద్యమాన్ని బలపరుస్తూ సభలు ఊరేగింపులు జరుపరాదని బెంగ్లూరు కంటోన్మెంటు జిల్లామేజిస్ట్రేటు ఉత్తరవు చేసెను. ఈ ఉత్తరవు ఆగస్టు 31 వ తేదీ వరకు అమలులో నుండును.

ఢిల్లీ

ఢిల్లీ పరిస్థితులు - కమిషనరు ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 12:—

నిన్న ముఖ్యంగా అల్లరులకు ప్రధాన స్థానమైన చాందిని చౌకులో పోలీసువారు సైనికులు పహరా తిరగటంవల్ల ప్రశాంతంగా ఉన్నది. పాత ఢిల్లీలో అయిదు మ్యూనిసిపలు మన్ను వసూలుచేసే కార్యాలయాలను తగులపెట్టిరి లేదా లూటీచేసిరి. సాన్జీమండీలోని గోధుమ పిండి మరలోకి ఒక గుంపు జొరబడి పిండి యెత్తుకొనిపోయిరి.

నహూసరకలో ఒక ఊరేగింపు పోతుండగా అక్కడ పహరాతిరుగుతున్న పోలీసులాఠీపై ఆ గుంపులోని వారు రాళ్లు వేసినట్లును పోలీసువారు ఆత్మరక్షణకై తుపాకులకాల్చినట్లును తెలియుచున్నది. ఒకరికి బలమైన గాయములు తగులగా ఆసుపత్రిలో చేర్చిరి. ఈరోజు మూసివేయబడిన బ్యాంకులన్నీ రేపటినుంచి పని జేయవలెనని బ్యాంకు ఏజెంట్లు తీర్మానించిరి.

ఛార్గంజి పోస్టాఫీసులోకి ఒక పెద్ద అల్లరి గుంపు జొరబడి స్టాంపులను పోస్టుకార్డులను చిందరవందరగా పారేసి తగులపెట్టపోయుండగా పోలీసువారు అడ్డుపడి తుపాకులుకాల్చి చెదరగొట్టిరి. అందువల్ల ఒకరు చనిపోయిరి. ఒకరికి గాయములు తగిలెను. చారిబజారులో దుండగీండ్రు యిండ్లమీదమెక్కి పోలీసువారిమీద రాళ్లువేస్తుండగా వారు తుపాకుల కాల్చిరి. అందువల్ల యెవరికిని గాయములు తగిలినట్లులేదు.

కరోలుబాగులో ఒక వైనా దేవియుని యిల్లు బద్దలుకొట్టి సామానంతా వైటపాలేసిరి. ఒక గుంపువచ్చి వాటిని తగులపెట్టపోతుండగా పోలీసువారు వచ్చి చెదరగొట్టిరి. రాకపోకలు పట్నంలో చాలభాగములలో మామూలుగానే జరుగుచున్నవి. సైన్యము పహరా బాగా యెక్కువగా జరుగుతున్నది.

శ్రీపు కమిషనరు ఏ. వి. ఆస్క్విథుగారు నేడు మధ్యాహ్నము రేడియోలో మాట్లాడుతూ యీ ఉదయం పట్నంలో అల్లరు లేమియు జరుగనట్లును పరిసరాలలో స్వల్పంగా జరిగినట్లును పోలీసువారు చెదరగొట్టినట్లును, మొత్తంమీద పరిస్థితి అణగియున్నట్లును చెప్పిరి.

గౌరవ బెంచి మేజిస్ట్రేటులు

మద్రాసు, ఆగస్టు 13:—

శ్రీ ఎమ్. సాగస్వామినాయుడుగారు తిరుత్తణిలోను, శ్రీ ఎస్. డి. కొమారిరావుగారు నుత్తిలోను, శ్రీ ఎమ్. కృష్ణమూర్తిరావుగారు కడపలోను, శ్రీ ఎమ్. సీతారామయ్య, శ్రీ ఎమ్. వెంకటరెడ్డిగార్లు నరసరావుపేటలోను గౌరవ బెంచి మేజిస్ట్రేటులుగా నియమింపబడిరి.

బెజవాడ పురపాలక సంఘం

శ్రీ కొత్తా సుబ్బరావు పంతులుగారు బెజవాడ మునిసిపాలిటీ సభ్యుడుగా ఎన్నుకోబడిరి.

చిత్తూరు విద్యార్థుల అరెస్టు

ఆంధ్రదేశమున అరెస్టుల కనమ్మతి

(స్వకీయవిలేఖరి)

చిత్తూరు, ఆగస్టు 12:—

నిన్న జరిగినసభలో మాట్లాడిన విద్యార్థులను ముగ్గురను మరి నల్గురను యీ ఉదయం పోలీసువారు అరెస్టుచేసిరి. దానిపైరోజు బోర్డుహైస్కూలు విద్యార్థులు చాలమంది పాఠశాలలకు వెళ్లుటమానిరి. అరెస్టుకాబడిన వారిని చిత్తూరు డిప్టీ మేజస్ట్రేటు యెదుట హాజరుపెట్టగా యీ సాయంత్రం 4-30 గంటలనుండియు విచారణ జరుగుచున్నది.

తిరుపతి

తిరుపతి, ఆగస్టు 12:—

తిరుపతి దేవస్థానం హైస్కూలు విద్యార్థులు శ్రీగోవిందరాజ పుష్కరిణివద్ద సమావేశమై నాయకుల అరెస్టుల కసమ్మతి దెల్పుచు తీర్మానించిరి.

బళ్లారి

ఆగస్టు 12:—

ఇచట బళ్లారి ఉన్నత పాఠశాల విద్యార్థులు నిన్న సాయంత్రం సాంబమూర్తి మైదానములో సభజరిపి అరెస్టులను నిరసించుచు తీర్మానము గావించిరి.

వెనుకొండ

వెనుకొండ, ఆగస్టు 12:—

వెనుకొండ బోర్డు హైస్కూలు విద్యార్థులు చాలమంది నిన్న స్కూలుకు వెళ్లుటను మానిరి.

నరసారావుపేట

ఆగస్టు 10:—

నాయకుల అరెస్టులకు అసమ్మతి తెలుపుటకు స్థానిక యువజనసంఘమువారు శ్రీముక్తి నూతలపాటి హనుమంతరావుగారి అధ్యక్షతను సభజరిపిరి.

చిత్తూరు

ఆగస్టు 11:—

ఇచట విద్యార్థులు బోర్డు హైస్కూలు వద్ద ప్రాయోపవేశము చేయుచుండగా జిల్లా జడ్జి, కలెక్టరు, పోలీసు సూపరింటెండెంటు వచ్చి అటుల వలదని వారించిరి. సాయంత్రం సభజరుగగా శ్రీ కె. వరదాచార్యులుగారు విద్యార్థులను ప్రస్తుతం సమ్మెమానవలసిందిగా చెప్పగా అట్లేయని ఒప్పుకొనిరి. మిలిటరీ దుస్తులు కుట్టుపనిచేయువారు ప్రభుత్వ నిర్బంధచర్యల నిరసించుచు తీర్మానించిరి.

ఒంగోలు

ఆగస్టు 11:—ఒంగోలు పట్టణ యువజన సంఘమువారు నిన్న సభచేసి కాంగ్రెసు సంఘములపై నిషేధము తొలగించవలెనని యా, కాంగ్రెసు నాయకులను విడుదలచేయవలెనని కోరుచు తీర్మానించిరి.

గుంటూరు

ఆగస్టు 11:—నేడు గుంటూరు న్యాయవాది సంఘమువారు శ్రీ టి. నాగభూషణంగారి అధ్యక్షతను సమావేశమై భారతదేశమునకు తక్షణమే సంపూర్ణ స్వరాజ్యము నీయవలెనని అ. భా. కాంగ్రెసు సంఘము చేసినతీర్మానమును ఆమోదించుచును, స్వతంత్ర భారతదేశము తప్పక శత్రువులతో పోరాడి మిత్రరాజ్యముల యుద్ధవిజయమునకు దోడ్పడునని యు, కాంగ్రెసు నాయకుల అరెస్టు చేయుచున్న ప్రభుత్వవైఖరిని ఖండించుచును తీర్మానించిరి.

మద్రాసురాష్ట్ర స్థితిగతులు

మద్రాసు ప్రభుత్వ ప్రకటన

మదరాసు, ఆగస్టు 13:—

మదరాసుప్రభుత్వమువా రీక్రింది ప్రకటనను గావించుచున్నారు:—

గుంటూరుజిల్లా తేనాలిలో దప్పుమిగిలిన ప్రమాదంతటను పరిస్థితులు సౌమ్యముగనున్నవి. ప్రదర్శనములుగాని, దురదృష్ట సంఘటనలుగాని జరుపబడలేదు. విద్యార్థులు సమ్మె సాగించుచునే యున్నారు. గాని 100 కి 50 మంది బడికి వచ్చుచున్నారు.

మద్రాసులో చాలమంది విద్యార్థులు తిరిగి క్లాసులకు హాజరగుచున్నారు.

ఉప్పు సత్యాగ్రహం

రామ్నాడుజిల్లా సాయిల్‌గుడిలో పికెటింగ్, ఉప్పుతెచ్చుట జరిగెను.

హర్తాళాలు విద్యార్థుల సమ్మెలు

చాల పట్టణములలో కొద్దికొద్దిగ హర్తాళములు జరుపబడుచున్నవి. కొన్ని దుకాణములు తెరవనియుంచబడెను. కొందరు విద్యార్థులు కొన్నిచోట్ల సమ్మెలు సాగించుచున్నారు. చాల జిల్లాలనుండి ఉద్యమమును బలపరచుచున్న నివేదికలు రాలేదు.

ఉద్యోగనియామకాలు

మద్రాసు, ఆగస్టు 13:—

డబ్ల్యు. వి. పెరుమాళ్ గారిని ఒకనెల కర్నూలు అడిషనల్ హెల్త్ఆఫీసరుగ కలరా నివారణ నిమిత్తం నియమించారు. వారిని అసిస్టెంటు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్‌గ శ్రీ ఎతిరాజులునాయుడుగారి స్థానే నియమించారు.

వళ్లంరాజుగారియిల్లు సోదా

కాకినాడ, ఆగస్టు 11:—

తూర్పు గోదావరిజిల్లాబోర్డు అధ్యక్షులను యం. వళ్లంరాజు యం. యల్. ఏ. గారి యింటిని యీ ఉదయం పోలీసువారు సోదాచేసిరి. (స్వ. వి.)

వసంతకుసుమాకరము
రసాయనము ప్రమేహరోగములకుమంచిది
తు 1 కి రూ 30.
ఆర్షరసాయనశాల, ముక్త్యాల

లకోటా ప్రశ్నలు
5 ప్రశ్నలు వ్రాసి కవరులోయుంచి సీల్లు వేసి పంపిన దేవీమహిమచే ఫలితములనువ్రాసి మీ సీల్లకవరు సహా పంపుటకు రు. 1-8-0.
శ్రీ సరస్వతీ జ్యోతిషాలయం,
టెంపుల్ స్ట్రీట్, కాకినాడ.

గర్భ బహిష్టు నివారణకు, దంపతి-కళ, హస్తి లేఖం డా, నిశ్చయముగా పనిచేయును. శాశ్వతముగా అవుటకు రు. 4-4-0. తాత్కాలికముగా 6 మాసములకు రు. 1-4-0. స్రావము, సులభమయిన ప్రసవము, 24 గంటలలో పూర్తిస్రావము. వెల రు. 2-5-0. కాంట్రాక్టుకూడ తీసికొనబడును. ప్రత్యేక రిజిస్టర్డు మార్కు- కరపత్రమును చూడుడు. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.
KAVIRAJ M. KAVYATIRTHA (Jalpaigurl) Branch:70, CORNWALLIS ST, Calcutta

మహాఖండార్కలేహ్యం
అజీర్ణము పైత్యము వాంతులు మొ॥వాటిని హరించి జీర్ణశక్తినికలిగించును. 15తు॥డబ్బి రు 1 వి. పి. రు 0-7-0 పి. శ. ఏ. అందు కంపెనీ, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

హాయ్-హాయ్
"సంజీవి మాల్‌టెడ్ ఫుడ్"
సంజీవి డిపో
కొత్తపల్లి - (తూ. గో. జిల్లా)
ఒక్కగ్లాసు "సంజీవి మాల్‌టెడ్ ఫుడ్"
కలిసినపాలు, సొమ్మసిల్లిన మీ ప్రాణమునకు హాయిని; బలహీనమైన మీ దేహమునకు పుష్టినీ; సమకూర్చును.
ఇది జీవనీయ పదార్థముల (విటమిను) మిళితమైన అమూల్య దేశీయ ఆహార పానీయము.
ఆంధ్ర, వైజాం, దత్తమండలాలకు
సోల్ యేజంట్లు:—తటవర్తి నారాయణమూర్తి అండ్ సన్సు, భీమవరం. (ప. గో. జిల్లా.)

జీవితపు ఖర్చులు వెరిగిపోయిన యీదినములలో
Glaxo గ్లాక్సో
ఇంకను బిడ్డలకు మిక్కిలి పోడిమి గల ఆహారమై యున్నది.
యుద్ధపు పూర్వధరలే ఉంచబడినవి.

కోడక్ ఫిల్ము మీద ప్రపంచ ఖ్యాతివడసిన చిత్రములన్నియు తీయబడినవి
KODAK FILM 8 EX. 2¼×3¼ IN. KODAK VERICHROME FILM V620
కోడక్ లిమిటెడ్. (ఇంగ్లండులో స్థాపితము)
బొంబాయి - కలకత్తా - లాహోరు - మద్రాసు.
కోడక్ రెగులర్ · వెరిక్రోమ్ పానటామిక్-X · సూపర్-XX

'నీకు ఉపయోగమునకు కావలసిన సబ్బులన్నీ'
బంగారంవంటి 501 బట్టలసబ్బుగూడా ఉపయోగించేందులకేనని నీకు తెలియును. ఏవిధంగానూ సప్లయిలో తక్కువకలేదని ప్రతివారు తెలిసికొనవలసిన విషయం. మార్కెట్టులో జాస్తిగా వున్నది. కూడ పెట్టుకోవడం ఎవ్వరికి సహాయం చెయ్యదు. కూడ పెట్టుకొన్నవారికి ఏమీలాభం లేదుకూడాను.
కర్తలు, ఉపయోగించువారు ఈప్రియమైన సబ్బుదొరకక్కపోయినట్లయితే చాలా చిక్కులలో పడవలయుననే భయంతో కావలసినదానికంటె ఎక్కువకొని దాచుకొన్నారు. అందువల్లనే ఈ ఎక్కడలేని డిమాండు వస్తూవున్నది. ఈవిధంగా వచ్చే డిమాండును ఎదుర్కొనడం కష్టమైనపని.
ప్రతివారు వారికి కావలసిన 501 సబ్బుమాత్రమే ఎక్కువ తక్కువలు లేకుండా కొనుగోలుచేస్తే సరసమైన ధరలకు గిట్టుబడేగాకుండా అందరికి ఎల్లప్పుడు అందుబాటులోగూడా వుంటుంది. మేముగూడా, అందరి అందుబాటులో ఉంచగలందులకు ప్రయత్నాలు చేస్తాం. మా సేల్సుమన్ దేశమంతటా పూర్తిగా తిరిగి పెద్ద చిన్న అనే భేదం లేకుండా ప్రతివర్తకునివద్ద అమ్మకానికి స్టాపు ఉండేటట్లు చూస్తాము.
501 SPECIAL HOUSEHOLD SOAP
501 CARBOLIC
501 LAUNDRY CHIPS
A TATA PRODUCT
తాతా ఆయిల్ మిల్సు కంపెనీ లిమిటెడ్, తాతాపురం, బొంబాయి.

నాగపూరులో దారుణమగు కాల్పులు

(1-వ పేజీ తరువాయి)

వలన యెవ్వరికి గాయము తగులలేదు. ఈ ప్రాంతములలో 150 మందిని పట్టి వేసిరి. ఇతర ప్రదేశములయందు అల్లరులేమియు జరుగలేదు.

కాంగ్రెస్ ప్రచార సంబంధమున యిరువురు కొన్ని కాగితములను వైపుచేయుచుండగా పోలీసులు కాగితములను పట్టుకొనిరి. మరుసంగా ఉత్తరమున ప్రజలు టెలిఫోను తీగెలను కోసివేసిరి. పోలీసులు వెంటనే తీగెలను సరిగా తగిలించిరి.

పతాక నెగురవేసినందుకు 2 సం॥ కఠిన శిక్ష

కాంగ్రెస్ పతాక నెగురవేసినందులకును, సభలో నుపన్యసించినందులకును ఒక కాంగ్రెస్ వాదికి 2 సం॥ కఠినశిక్ష విధింపబడెను.

నగరమునందలి పరిస్థితుల వివరములు

అల్లరులు జరుగుచున్న ప్రాంతములలో ఉద్రేకము, ఆవేశము మిక్కుటముగా నున్నను నగరపరిస్థితులు చాలవరకు చక్కబడినట్లు కనబడుచున్నది. పనిచేయుచున్న మిల్లులసంఖ్య తక్కువయైనను మిల్లుప్రాంతము శాంతముగానే యున్నది. సబర్బన్ వైళ్లు క్రమముగా నడుచుచున్నవి. గిద్గాం, కాల్బాదేవి, మఝుగా, దాదర్, పెరేలు ప్రాంతములలో ట్రాములు, బస్సులు నడుచుటలేదు. నిన్న వైకుల్లావద్ద ఆగినట్రాములు, లాల్‌బాగునరకు నడుచుచున్నవి. మహమ్మదీయులు నివసించు ప్రాంతములలో ట్రాములు, బస్సులు సరంతరాయముగా నడుచుచున్నవి.

ఉత్తరమున గిర్గాం, ఘాట్‌లేశ్వర్, కాల్బాదేవి ప్రాంతములలోను, ఉత్తరమున దాదర్, మఝుగా, పెరేలు ప్రాంతములలోను దుకాణములు మూయబడియున్నవి. మహమ్మదీయులు నివసించుచోట్ల దుకాణములు తెరువబడియున్నవి.

బొంబాయి మార్కెట్లు, పాఠశాలలు మూయబడియున్నవి. విద్యార్థులు ప్రదర్శనములు చేయుచు వీధులలో తిరుగుచున్నారు. చక్కెరధాన్యముతీసికొనిపోవుచున్న రెండు లారీలరాని ప్రజలు వానిని లూటీచేసిరి. అల్లరి జరుగుచున్న ప్రాంతములలో పోలీసులు, మిలిటరీ కాపలా కాయుచున్నారు. రోడ్లపైనున్న అడ్డంకులను తీసివేయుటకు తమకు తోడ్పడవలెనని వారు ప్రజలకు ఉత్తరువు చేయుచున్నారు.

సెక్రటేరియటువద్ద ప్రదర్శనములు

బొంబాయి, ఆగస్టు 12:—

వీధులలో కేకలువేయుచు తిరుగుచున్న లేకుండా జరిగిపోయెను. విద్యార్థులు సెక్రటేరియటు యెదుట చేరి ప్రదర్శనములు గావించిరి. దాదాపు డజెను మంది సెక్రటేరియటులోనికి తోసుకొని వచ్చిరి. పోలీసులు వారిని వెళ్లగొట్టిరి.

కార్మికనాయకుల అరెస్టు

సమ్మె చేయవలసినదని మిల్లు పనివారిని ప్రోత్సహించినందుకు గాను 5 గురు కార్మిక నాయకులను పోలీసులు అరెస్టుచేసిరి.

బంద్రాకోర్టు భవనముమీద కాంగ్రెస్ పతాక నెగురవేయ ప్రయత్నించిన ఒక కాంగ్రెస్ వాలంటీరును అరెస్టుచేసి, మూడు నెలలు కఠిన శిక్ష, 40 రూపాయల జరిమానా విధించిరి.

చేంబూరులో ఊరేగింపుకు అధ్యక్షులుగా నున్నందుకు 3 గురు కాంగ్రెస్ ప్రచారకులను అరెస్టుచేసిరి. మాలాడ్ పరిసరములలో 9 మందిని అరెస్టుచేసిరి.

విల్లీపార్లెలో జనసమూహములు గోడ్లకు అడ్డంకులు కట్టిరి. వారు ఒక తపాలాపెట్టెను పాడుచేసిరి. రెండవ తరగతి కంపార్టుమెంటులోనికి వెళ్లి మెత్తలను చీలికలు చేసిరి. పోలీసులు వీరిని పారద్రోలిరి.

గుండుదెబ్బలతో 5 గురు ఆసుపత్రిలో చేర్చబడిరి

మహాజన్ అసోసియేషను (కాటన్ మార్కెటు) లోనికి ప్రవేశించి పోలీసులచ్చటనున్న 21 రిని అరెస్టుచేసిరి.

నేడు మొత్తము 5 గురు గుండు దెబ్బలతో ఆసుపత్రికి వచ్చిరి. వీరిలో ఒకతె స్త్రీ. ఈమె తన భవనమునందలి రెండవ అంతస్తుపై నిలిచి, వైటికి చూచుచుండగా గుండుదెబ్బ తగిలెను. లాఠీచార్జివలన దెబ్బలు తిన్న 12 మందిగూడ ఆసుపత్రిలో చికిత్సపొందిరి.

కర్ఫ్యూ గుట్ట అమలులోనికి వచ్చిన తరువాత నగరము శాంతముగా నుండెను.

అహమ్మదాబాదులో పోలీసుకాల్పులు

అహమ్మదాబాదు, ఆగస్టు 12:—

నేటి ఉదయము నాగరంగపురములో ప్రభాత ఫేరీని చెదరగొట్టుటకు పోలీసులు 2 గుండ్లు కాల్చిరి. జెల్లిపోవలసినదని పోలీసులు కోరగా వెళ్లిపోక ప్రజలు పోలీసులపై రాళ్లు రువ్వుటచేత పోలీసులు కాల్పవలసివచ్చెను. కాల్పులవలన యెవ్వరికి దెబ్బలు తగులలేదు. కర్ఫ్యూ ఉత్తరువును ఉల్లంఘించినందులకు గత రాత్రి కొంతమందిని అరెస్టుచేసిరి.

పోలీసుస్టేషను తగులబెట్ట ప్రయత్నము

అహమ్మదాబాదు, ఆగస్టు 12:—

నేడు నగరములో యెక్కువ అల్లరులు లేకుండా జరిగిపోయెను. అయితే పోలీసుస్టేషను తగులబెట్టుటకు జనసమూహము ప్రయత్నించిరి. ఈ చుట్టుప్రక్కల నివసించువారు నేరస్థుల ఆచూకీ తెలుప నిరాకరించుటచే 16 మందిని అరెస్టుచేసిరి. మూడు కోర్టుల వద్ద అల్లరి సంభవించెను. వారిని వెంటనే పోలీసులు వెళ్లగొట్టిరి. అల్లరిగా ప్రవర్తించినందుకు యింకా 20 మందిని అరెస్టుచేసిరి.

అహమ్మదాబాదులో చాల దురాగ్రహములు జరుగుచుండుటచే, ఏ యింట్లోనుండు ఈ దురాగ్రహములు జరుగుచున్నవో ఆ యింట్లవారు నేరస్థుల ఆచూకీ తెలుపనిచో అరెస్టుచేతురని జిల్లామేజిస్ట్రేటు ఉత్తరువు గావించియున్నాడు. కర్ఫ్యూ ఉత్తరువు యిదివరకు రాత్రి 7 నుండి ఉ॥ 7 వరకు అమలులో నుండెను. ఇప్పుడు రాత్రి 7 నుండి ఉదయము 6 వరకు అమలులో నుండును. మహమ్మదీయులు నివసించుప్రదేశముల కిది వర్తింపదు. మణినగర్, ఆనంద్ మున్నగు స్థలములలో టెలిగ్రాఫ్‌తీగెలు తెంపినట్లు వార్తలు వచ్చినవి.

పూనాలో అధికారులచర్యలు

పూనా, ఆగస్టు 12:—

పూనాలో మూడురోజులనుండి నిరంతరముగా అల్లరులు జరుగుచుండుటచేత పోలీసులకు సహాయముగా బ్రెన్‌గన్నులను గరించిన వారు (తుపాకులు) మిలిటరీ నేడు మధ్యాహ్నము రప్పింపబడిరి. కత్తులు, బాకులు మున్నగు ఆయుధములను పట్టుకొని వెళ్ళరాదని జిల్లా మేజిస్ట్రేటు ఉత్తరువు చేసెను. కర్ఫ్యూఉత్తరువు నేటిరాత్రినుండి యు రాత్రి 7-30 నుండి ఉదయం 5-30వరకు అమలులోనుండును.

సూరత్‌లో జనులపై కొద్ది బలప్రయోగము

సూరత్, ఆగస్టు 12:—

నేడు సూరతులో దుకాణములు మూతపడియుండెను. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లుటలేదు. ఉదయము చాల ప్రదేశములలో పోలీసులు మృదువుగా బలప్రయోగముగావించి జనులను వెళ్ళగొట్టిరి. కొన్ని ప్రదేశములలో జనసమూహము టెలిఫోను తీగెలను కోసి రోడ్లకు అడ్డముగా పెట్టిరి. అనుమానముపై హరిపూరులో పోలీసులు చాలమందిని పట్టివేసిరి.

షోలాపూరులో అరెస్టులు-శిక్షలు

షోలాపూరు, ఆగస్టు 12:—

144 సెక్షను నుల్లంఘించి సభ చేసినందుకు బార్సీ కాంగ్రెస్ నాయకుడగు కర్వెల్ ఎమ్. ఎల్. ఏ. గారిని అరెస్టుచేసిరి. సబ్ మేజిస్ట్రేటు ఈయనకు 18 నెలల శిక్ష 1 వేయి రూపాయల జరిమానా విధించెను

ప్రభుత్వమువారి ఉత్తరువు నుల్లంఘించి ఊరేగింపు చేసినందుకుగాను నగర మేజిస్ట్రేటు బాబా సాహెబు బాగే వాదికర్ గారికి 18 నెలలు శిక్ష 500 రూపాయలు జరిమానా విధించిరి. షోలాపూరు మునిసిపాలిటీ మాజీ అధ్యక్షుడగు విషుభాన్ సాతీ గారిని డిఫెన్సు ఆర్డినెన్సుక్రింద అరెస్టుచేసిరి.

సంయుక్తపరగణాలు

అలహాబాదు, ఆగస్టు 12:—

ఊరేగింపుగా పోవుచున్న ఒక గుంపును చెదరగొట్టుటకు పోలీసులు ముమ్మారు తుపాకులు కాల్చిరి. తుపాకులు కాల్చుటకు పూర్వము లాఠీచార్జీ జరిగెను. ఆడపిల్లల ఊరేగింపు ముందుకుసాగిపోయెను. వారందరూ పెద్దకీళుగలనుండ్రాతిరిగిరి. ఒకవిద్యార్థిని మరణించెను. 12 మంది విద్యార్థులకు దెబ్బలు తగిలెను. దెబ్బలు తగిలినవారిలో 5 గురు ఆడపిల్లలు కలరు. గాయపడిన వారిలో ఇద్దరు ప్రాణాపాయస్థితిలో ఉన్నారు.

తపాలాలారీలు తగులబెట్టబడుట

తపాలా మోటారులారీ యొకటియును, రెండు లారీలును వీధులలో కొన్నిచోట్ల తగులబెట్టబడెను.

అరెస్టులు

అలహాబాదులోని నేమనలు హెరాల్డు పత్రిక విలేఖరియగు పి. డి. తాండన్ గారు బొంబాయినుంచి తిరిగివచ్చుచుండగా గత రాత్రి వైనీస్టేషనువద్ద అరెస్టుచేయబడి వైనీ జెయిలుకు ఇండియా డిఫెన్సు ఆర్డినెన్సుక్రింద నిర్బంధ ప్రవాసములో నుంచుటకు గొంపోబడిరి.

లక్నో విద్యార్థుల సమ్మెజరుగుచునే యున్నది

లక్నో, ఆగస్టు 12:—

లక్నోలోని కాలేజి విద్యార్థులును, స్కూళ్లలోని విద్యార్థులును ఇంకను సమ్మె చేయుచునే యున్నారు. పట్టణములో జరిగిన కొన్ని దుండగములకు యీ విద్యార్థులే బాధ్యులు.

దౌలత్‌గంజ్ ప్రాంతంలో కొందరు విద్యార్థులు టెలిఫోను తీగెలను తెంపిరి. లక్నోలోని టైలస్టేషను మీదకు వెళ్లి దురాగ్రహములు చేయవలెనని ప్రయత్నములు చేయబడెను. కాని పోలీసువారు వెంటనే వచ్చి అటువంటిది జరుగకుండా చేసిరి. కొందరు చిన్న పిల్లలు వీధులలో కేకలువేయుచు దుకాణములను మూయవలసినదిగా అరచిరి. నగరమంతటను పరిస్థితి జరుగుచున్నది. విశ్వవిద్యాలయ భవనముల వద్ద పోలీసులు కాపలా కాయుచున్నారు. సోమవారము నాకు అచట తుపాకులు కాల్చబడెను.

సంయుక్తపరగణాల ప్రభుత్వమువారీ క్రింది రీతిగా ఒక ప్రకటన చేసినారు

లాఠీచార్జీ జరిగినప్పుడు దెబ్బలు తగిలిన విద్యార్థులలో ఒకరు మరణించెనని కథంతయొకటి వ్యాపించియున్నది. ఇది తద్దన అబద్ధము.

కాన్పూరులో

మిల్లులలో హాజరయిన కార్మికుల సంఖ్య తక్కువది. ఏజిను మిల్లు, మిర్జాపూర్ జీన్ ఫ్యాక్టరీ, ఇండియను సప్లయి కంపెనీ యీ మూడింటిలో సమ్మెజరిగినది మిగిలిన మిల్లులు పనిచేయుచున్నవి. లక్ష్మీనారాయణ కాటను మిల్సులోను వైసాన్ మాన్యఫాక్చరింగు మిల్సులోను రాత్రివేళ పని చేసే వాళ్లు గత రాత్రి పనిలోనికి పోలేదు. బయట గుంపుగా చేరి ఆర్భాటము చేసిరి. పోలీసువారు లాఠీచార్జీచేసి 18మందిని అరెస్టుచేసిరి.

నగరంలో టెలిఫోనుతీగెలు మరికొన్ని చోట్ల తెంపివేయబడెనని వార్తలు వచ్చెను.

మురాదాబాదు

మురాదాబాదులో జిల్లా మేజిస్ట్రేటు 144 సెక్షను అమలుపరచెను. 15 దినముల వరకు అమలులోఉండునని ఉత్తరువు జారీ చేసెను. 5గురి కంటె ఎక్కువమంది సమావేశంకారాదు. ఆగస్టు 10 తేదీని హర్తాళము ప్రారంభింపబడెను. ఇంకను జరుగుచున్నది.

పోలీసు తుపాకుల కాల్పులవల్ల గాయపడినవారు 10 మంది ఆస్పత్రికి చేర్చబడిరి. నేడుదయము మరొక యిద్దరు ఆస్పత్రిలో చేర్చబడిరి. గాయపడినవారిలో ఒక పోలీసు కనిస్టేబిలు, కొల్వాలు జిల్లాపోలీసు సూపరింటెండెంటుకలకు నగరమంతటను పోలీసులు గస్తీ తిరుగుచున్నారు. జిల్లా మేజిస్ట్రేటున్ను పోలీసు సూపరింటెండెంటున్ను స్వయంగా శ్రద్ధవహించుచున్నారు.

ఆగ్రాలో తుపాకీకాల్పులు

ఆగ్రా కాలేజీవద్ద నిన్న రెండుపర్యాయములు పోలీసులు జనులగుంపుపై తుపాకులు కాల్చిరి. కొందరు గాయపడిరి. ఎందరుమరణించిరో తెలియలేదు.

జయరాందాసుదౌలతురాంగారిఅరెస్టు

కరాచి, ఆగస్టు 11:—

మాజీకాంగ్రెసు వర్కింగుకమిటీసభ్యుడు శ్రీ జైరామదాస్ దౌలతరామ్ గారు జెకోబాదులో యీదినం సాయంత్రం అరెస్టు చేయబడిరి.

మరణదండనలు—కొరడాదెబ్బలు

నిప్పంటించుట పరులను గాయపరుచుట ఈ నేరాలకు మరణదండన విధింపబడవచ్చుననియు, అల్లరిసేరమునకు కొరడా శిక్ష విధింపబడుననియు ప్రకటింపబడెను.

బీహారు అడ్వకేటుజనరలు రాజీనామా

పాట్నా, ఆగస్టు 12:—

బీహారు అడ్వకేటు-జనరలు శ్రీ బద్రేవ సాహేబుగారు తమ ఉద్యోగానికి రాజీనామా నిచ్చినట్లు తెలుస్తున్నది.

అనేక విద్యాసంస్థల విద్యార్థులు బళ్లకు హాజరుకాలేదు. పికెటింగు చేసినందుకు 7 గురు అరెస్టుచేయబడిరి.

ఢిల్లీ అసెంబ్లీ సభ్యుని అరెస్టు

శ్రీ సత్యనారాయణసింగు ఢిల్లీ అసెంబ్లీ సభ్యుడు శ్రీ మహామాయ్ ప్రసాదుగార్లు యీవారళ బొంబాయినుండి రాగానే అరెస్టు చేయబడిరి.

సంతాల్ పరగణా జిల్లాకాంగ్రెసు కార్యాలయం సీలుచేయబడెను.

వంగరాష్ట్రం

బెంగాలు వైద్యసంఘంనుండి రాజీనామా

కలకత్తా, ఆగస్టు 12:—

శ్రీ డి. కే. సేనుగుప్తాగారు బెంగాలు వైద్యసంఘంనుండి రాజీనామానిచ్చిరి.

ఇద్దరు ఏ. ఐ. సి. సి. సభ్యుల అరెస్టు

బెంగాలుకు వెళ్లిన యిద్దరు ఏ. ఐ. సి. సి. సభ్యులు బొంబాయినుండి తిరిగి రాగానే యీవారిఉదయం హౌరా రాష్ట్రేషనులో అరెస్టు చేయబడిరి.

అనేక విద్యాసంస్థల పిల్లలు యీవారళ బళ్లకువెళ్లకుండా వీధులలో ప్రదర్శనాలు జరిపిరి. కొన్ని ఊరేగింపులను పోలీసులు చెదరగొట్టిరి. విద్యార్థులు తరువాత పలు పార్కులలో సమావేశమై గాంధీజీని కాంగ్రెసునాయకులను విడుదలచేయవలెనని కోరుతూ తీర్మానం గావించిరి.

కుష్టియాలో విద్యార్థులు బళ్లకువెళ్లుట మానిరి. సాయంత్రం జతీంద్ర మోహన్ హాలులో జరిగిన బహిరంగసభలో ప్రభుత్వ నిర్బంధవిధానం ఖండింపబడెను. ఈ సభను జరిపినందుకు అధ్యక్షుడు సుకేశచంద్రరాయి అనువతనిని పోలీసులు అరెస్టుచేసిరి.

బెరిలీ కాలేజి విద్యార్థులు నిన్న తరగతులకు వెళ్లకుండా ఊరేగింపులు జరిపిరి. పోలీసులు కొద్దిగా లాఠీచార్జిచేసి 25 మందిని అరెస్టుచేసిరి. విద్యార్థులు యీవారళకూడా కాలేజికి వెళ్లలేదు. బెరిలీ జిల్లా కాంగ్రెసు కార్యాలయమును పోలీసులు కబళపరచుకొన్నారు.

పంజాబు

అమృతసరులో కాంగ్రెసు వాదుల మొత్తం అరెస్టులు 31

అమృతసరు, ఆగస్టు 11:—

అమృతసరులో అరెస్టుచేయబడిన కాంగ్రెసు వాదుల మొత్తం సంఖ్య 31 అయ్యెను. బావాహుకంసింగు సర్దార్ హరన్ సింగు చన్నాగార్లు యీటీవల అరెస్టు చేయబడిన వారిలో కలరు.

సరిహద్దురాష్ట్రం

రావల్పిండి జిల్లా కాంగ్రెసు అధ్యక్షుని అరెస్టు

రావల్పిండి, ఆగస్టు 11:—

శ్రీ లైబాడా తీర్థరామ్‌బాలిగారు రావల్పిండి జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు నిన్న రాత్రి అరెస్టు చేయబడెను.

సరిహద్దురాష్ట్రములో కాంగ్రెసుసంఘమునై అంక్ష

పెషావరు, ఆగస్టు 11:—

సరిహద్దు రాష్ట్రములో అఖిలభారత కాంగ్రెసు సంఘమును అక్రమసంఘముగా ప్రకటిస్తూ సరిహద్దు రాష్ట్ర ప్రభుత్వప్రత్యేక గెజిటులో ప్రకటన గావింపబడెను. ఇంతవరకు యీ రాష్ట్రములో అరెస్టులు జరుగలేదు.

(3-వ పేజి చూడుడు)

బహిష్టు, గర్భము శీఘ్రకారణముచే నైనను 4, 5, మాసములుగా నిలిచిపోయినను "రుతు ప్రవర్తిని", గర్భస్రావంటు రిజిష్టర్డు, నివారించును. వెల రు. 2/- పోస్టేజి 0-8-0.

సంతాన నిరోధము "పర్యతి" గర్భస్రావంటు రిజిష్టర్డు గర్భము కాదు. ఆరోగ్యమును, చెరపక నక్రమ ప్రాణమును కలిగించును. శాశ్వతముగా నుండుటకు రు. 3/- తొల్కాలి రూ రు. 1-8-0. పోస్టేజి వేరు. ఇంగ్లీషులో వ్రాయుడు.

KAVIRAJ R. CHAKRAVARTHY,
24, Debendra Ghosh Road(A,P,M.)Calcutta
Phone South 308.

శ్రీ గనోక్వెల్ అన్నిచోట్ల దొరకును
అన్నిరకాలను అద్భుతముగా తగ్గించును.
ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

ఆకసము
ఆక్రమించి
గెల్వాండుడు!

గవర్నరు
యుద్ధనిధికి
చందా నొసంగి
విమానములను
అధికముగా
చేర్పించుడు!

ప్రొడక్షన్ మానేజరు: ఇప్పుడు నేను మోటింపబడినది బాలా యున్నది. నా పదవ్య వేపరు. మెటాలర్ పల్పు యొక్క గోళమవన్నె వర్తమును తెలుపుచేయుటకు పోడిమియైన పాదపమునకై నేను మోటించియుంటిని. ఈ పదార్థము యిర్కడ పుష్కలముగా దొరకును. నాకు యెప్పుడు పని కలుగుతేయునది వేపలే గాని ఉక్కుగాదు.

ఉక్కు ప్రతినిధి: కాని నేను లేకుండా మీరేమియు చేయజాలరు. మీకు కాలెండరు రోల్సు, స్టీం యింజన్లు, స్ట్రైయింగ్ పంపులు, రివాల్వింగ్ కత్తులు, తదితర యంత్రములు కావలెను. మొదటినుంచి తుదివరకు నేను మీ కవసరము.



TATA AND SCOB
ది తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్, & ది స్టీల్ కార్పొరేషన్ ఆఫ్ బెంగాల్ లిమిటెడ్ వారిచే ప్రకటితము.

మోహంపచేయు
ముఖరాగమునకు
కాంతి
టాయిలెట్ సోపు
క్రొప్పు సంబంధము కాదు
SWASTIK OIL MILLS LIMITED
N5 108

మేము దాన్నిచెయ్యడానికి సహాయపడతాం—అదెంత మంచిదో మాకు తెలుసు



సన్‌లైట్ సబ్బు
తళ్ళాటెలను చూచి మరి తీసుకోండి
S. 46-400 TL
LEVER BROTHERS (INDIA) LIMITED

Printed & Published by S. Samabu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.